# ఊరెళ్తున్నార దొంగలున్నారు జాగ్రత్త!

-ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు
-అనుమానితులు సంచరిస్తే 100కు పట్టించాలి
-తాండూరు పట్టణ సిఐ సంతోష్ కుమార్

12లో..




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 13, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10


# కెసిఆర్ చేసిన తప్పులు కవిత బయట పెడుతుంది





- తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- చేవెళ్ల నియోజకవర్గంలో 95 కోట్ల నిధుల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు
- చేవెళ్లలో వంద పడకల ఆసుపత్రి భవనం శంకుస్థాపన
- అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్

చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన తప్పులను ఆయన కూతురు కవిత బయటపెడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ చేవెళ్ల శంకర్పల్లి మున్సిపాలిటీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాట్రోపోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి 95 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చేవెళ్ల నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి 17.5 కోట్ల నిధులతో నూతన ఆసుపత్రి భవనాన్ని శంకుస్థాపన చేసి ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని కెసిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చేవెళ్ల నియోజకవర్గం నూతన సర్పంచులకు సన్మాన కార్యక్రమంలో మంత్రి పాల్గొని సర్పంచులకు శాలువాతో

వివరాలు 11లో..

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి స్వామి వివేకానంద 164వ జయంతి సందర్భంగా భారస పార్టీ యువ నాయకులు చీర శ్రీనివాస్ ఆధ్వర్యంలో చంపాపేట ప్రస్తుత కర్మన్ ఘాట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ ఓల్డ్ గ్రామం నందు ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు



## ఓటర్ల తుది జాబితా ప్రకటించిన అలియాబాద్ కమిషనర్

శామీర్ పేట్, జనవరి 12,(ప్రజాజ్యోతి) అలియాబాద్ మున్సిపాలిటీ ఓటర్ల తుది జాబితాను సోమవారం మున్సిపాలిటీ కమిషనర్ చంద్రశేఖర్ ప్రకటించారు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019లోని సెక్షన్ 11, 12 ప్రకారం తెలంగాణ

6లో

## సంచలన వార్త కథనాలతో దూసుకుపోతున్న ప్రజాజ్యోతి

-రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ సి.నారాయణరెడ్డి అభినందనలు
-సీనియర్ జర్నలిస్ట్ దార్ల. శ్రీనివాస్ తో కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ



వివరాలు 8లో..

# స్వామి వివేకానంద 164 వ జయంతి ఘనంగా నేషనల్ యూత్ డే వేడుకలు

**- ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు**

**- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జనవరి 12 (ప్రజాజ్యోతి):** స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా మదీనాగూడ మైత్రి నగర్ కమాన్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి హఫీజ్ పెట్ డివిజన్ అధ్యక్షులు జితేందర్ ,మియాపూర్ డివిజన్ అధ్యక్షుల ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ గార్ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి నివాళులర్పించిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులందరికి నేషనల్ యూత్ డే శుభాకాంక్షలు తెలిపారు,మన దేశానికి యువత అమూల్యమైన సంపద, దేశ అభివృద్ధి లో కీలక పాత్ర యువతదే అని అన్నారు,అతి చిన్న వయస్సులో 1893 లో స్వామి వివేకానంద పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రిలీజియన్స్ లో ప్రసంగించి మన దేశ సంస్కృతిని తత్వాన్ని ప్రవేశ పెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు,ఆయన మన ఉపదేశించిన వాఖ్యా లు కెరటం నాకు ఆదర్శం,లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు, ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, ఉక్కు సంకల్పం కలిగిన యువత, మందలో ఉండకు ..వందలో ఉండటానికి ప్రయత్నించు..ఇలాంటి గొప్ప సూక్తులు ఇప్పటికీ స్ఫూర్తి ని అందిస్తూనే ఉన్నాయన్నార ు,మనమందరం ఆ యువ వయస్సు నుండి వచ్చిన వాళ్ళమే ప్రతి అడుగు ప్రణాళికా బద్ధం గా తెలివిగా ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు,ఈ వయస్సులో మనం ప్రశ్నించే గుణం అమర్చుకోవాలని, దేశ సామాజిక సంస్కరణలు,దేశ అభివృద్ధి యువత చేతుల్లో ఉర న్నారు,దేశంలోని యువత లేకుండా మనం మార్పులు,పురోగతి సాధించలేమని ,ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువతరం భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు,ఒక గోల్ ను ఎంచుకుని ఏకాగ్రతతో దానిని సాధించేవరకు ప్రయత్ని స్తూనే ఉండాలన్నారు,ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్ గౌడ్,మహేష్ యాదవ్, మాణిక్ రావు,అజిత్ సేనా ధిపతి ,కోటేశ్వరరావు ,మనోహర్, శ్రీధర్ గౌడ్,వి ష్ణు,సత్యనారాయణ రాజు,రవి గౌడ్, రమణయ్య సురేష్,శ్రీనివాస్ యాదవ్,గణేష్ ముదిరాజ్,రాజేష్ గౌడ్,వర ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి,విజయేందర్, పట్టాభిరామ్ శివరాజ్ ముదిరాజ్, వినోద్ యాదవ్ ,పవన్, బాబు ముదిరాజ్, రాము,మహేందర్ యాదవ్,ప్రసాద్,రాము యాదవ్,నగేష్, రెడ్డమ్మ, సాయి,శ్రీనివాస్, నవీన్, రాజు,శ్రీను నాయక్, చందు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా సంక్రాంతి మెగా ముగ్గుల పోటీలు

**- పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జనవరి 12 (ప్రజాజ్యోతి):** సంక్రాంతి సంబరాలలో భాగంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్పలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన ప్రియతమ నాయకులు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్,రాగం జాగృతి యాదవ్ విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు చుట్టుపక్కన ప్రాంత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంతో ఉత్సాహంతో రంగురంగుల ముగ్గులు వేసి సంక్రాంతి పండుగ వైభవాన్ని మరింత పెంచారు. ఈ సందర్భంగా ఆకర్షణీయంగా ముగ్గులు వేసిన మొదటి ముగ్గురు విజేతలు కృష్ణవేణి, మాధురి, పరమేశ్వరి లను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తరఫున నగదు బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... సంక్రాంతి సంబరాలను ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముగ్గులు మన సంస్కృతికి కళాత్మకతకు ప్రతిరూపాలు ఇంటి ముందు ముగ్గు వేయడం లక్ష్మీదేవికి ఆహ్వానం పలకడమేనని మన నమ్మకం అని అన్నారు. మహిళలు తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ముగ్గుల పోటీలు ఒక గొప్ప వేదిక చుక్కల ముగ్గులు గీత ముగ్గులు రంగురంగుల రంగవల్లులతో నేలంతా కళాఖండంగా మారుతుందన్నారు. కాలనీ వాసులందరూ కలిసి ఈ పోటీలలో పాల్గొనడం వల్ల సామాజిక సంబంధాలు బలపడతాయని అన్నారు. సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి మహిళకు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు, కాలనీవాసులకు పోటీ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, శారదా విద్యానికేతన్ ప్రిన్సిపల్ రోజీ, జడ్జెస్ తరుణం, సురేఖ,జబర్దస్త్ టీం వినోద్, సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్, మోహన్, సోనీ, శ్రేయ,తన్వి,స్వప్న మహిళా నాయకురాళ్లు చంద్రకళ,సౌజన్య, భాగ్యలక్ష్మి,కుమారి, జయ, సుధారాణి,జయమ్మ, లక్ష్మి,రోజరాణి, కళ్యాణి, రాములమ్మ,ఫాతిమ, గౌసియా, దేవి,కమల, సబియా,స్వాతి,చారీ,ఎల్లేష్, కుమార్ స్థానికవాసులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# తుల్జా భవాని దేవస్థాన ఆలయ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

**- ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,జనవరి 12 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారనగర్ లోని శ్రీ తుల్జాభవాని అమ్మవారి దేవస్థానం ఆలయ నూతన ధర్మకర్తల మండలి కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ఈవో సత్య చంద్రా రెడ్డి, సీని యర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... తుల్జాభవాని దేవస్థానం కు ఎన్నుకోబడిన చైర్మెన్ నూతన ధర్మకర్తల మండలి కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని,కార్యవర్గ సభ్యులు దేవాలయం అభివృద్ధికి కృషి చేయా లని, దేవస్థానంలో మంచి ప్రశాంత వాతావరణంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దైవ దర్శనం కలిగేలా చూడలని,దేవుడికి భక్తులకు మధ్య సేవ చేసేలా అవకాశం వచ్చింది అని, ఇట్టి అవకాశం ను సద్వినియోగం చేసుకుంటూ దైవ సేవలో, నిమగ్నం కావాలని,భక్తులకు, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ,వారికి అన్ని రకాల మౌలిక వసతులు కలిపిస్తూ దివ్య దర్శనం జరిగేలా చూడలని, మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. శ్రీ తుల్జా భవాని ఆలయ కమిటీ చైర్మన్ బి కె రాజశేఖర్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు పవన్ గుప్తా, శ్రీనాథ్, సత్యనారాయణ, మారం. శిరీష,రేణుక,రవీందర్ హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్, మాజీ కౌన్సిలర్లు విరేశం గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్,డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, జనార్ధన్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అన్వర్ షరీఫ్, రవిందర్ గౌడ్,రాంచందర్, పద్మారావు,నాగరాజు, నటరాజ, కవిత, పాండు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత నిర్మాణ రంగానికి సరికొత్త నిర్వచనం

**-రెండో ఎడిషన్‌తో తిరిగొచ్చిన నవిజి-8**



**హైదరాబాద్, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** బెంగళూరులో తొలి ఎడిషన్‌తో విశేష విజయాన్ని సాధించిన తరువాత నవిజి–8 తన రెండో ఎడిషన్‌తో మళ్లీ ముందుకొచ్చిందని న విజి–8 చీఫ్ విజనరీ స్ట్రాటజిస్ట్ సంధ్య వారియర్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆర్కిటెక్చర్, డిజైన్, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ, బిల్డింగ్ మెటీరియల్స్ రంగాలకు సంబంధించి దేశంలోనే అత్యంత ప్రభావవంతమైన వేదికలలో ఒకటిగా తన స్థానాన్ని మరింత బలపరుస్తుందని అన్నారు. ఈ రెండు రోజుల ఈవెంట్‌కు నవిజి–8ను సంప్రదాయ ఎగ్జిబిషన్‌లా కాకుండా ఒక క్యూరేటెడ్ ఎకోసిస్టమ్‌గా రూపొందించామని తెలిపారు. హైదరాబాద్ ఎడిషన్ భారత భవన నిర్మాణ సామాగ్రి, నిర్మాణ రంగాల పరిణామాన్ని ప్రతిబింబిస్తోందని చెప్పారు. బలమైన పరిశ్రమ, సంస్థాగత మద్దతు నవిజి–8 రెండో ఎడిషన్‌కు జాతీయ, ప్రాంతీయ స్థాయిలో ప్రముఖ పరిశ్రమ సంస్థల మద్దతు లభిస్తోంది. ఇది రంగంలో ఈ వేదికకు ఉన్న విశ్వసనీయతను, ప్రాధాన్యతను స్పష్టం చేస్తోందన్నారు.

# శానిటేషన్ అధికారులతో సమీక్షా సమావేశం జోనల్ కమిషనర్ హేమంత్ ఐఏఎస్



**శేరిలింగంపల్లి,జనవరి 12 (ప్రజాజ్యోతి):** శానిటేషన్ రివ్యూ మీటింగ్ శేరిలింగంపలి జోన్ మీటింగ్ హాల్ లో జోనల్ కమిషనర్ హేమంత్ ఐఏఎస్ అధ్యక్షతన జరిగింది.
ప్రధాన రహదారులతో పాటు కాలనీలలో అంతర్గత రహదారులు సైతం పరిశుభ్రతకు నెలవుగా నిలవాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ ఐఏఎస్ పేర్కొన్నారు. ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితుల నుంచి ముక్కున వేలేసుకునేంత శుభ్రంగా అందంగా రహదారులను తీర్చిదిద్దాలని ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుధ్య చర్యలే అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ప్రధానంగా పరిశుభ్రత చర్యలను ఏలా చేయాలో సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా ఉన్నందున ఆ స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని,క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలు తొలగించాలని, ఫ్లై ఓవర్‌లపై మట్టి ఇసుక ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జడ్సీ ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని, లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాల్నారు .ప్రతి షాపు కమర్షియల్ ఏరియా దుకాణాలలో డస్ట్ బిన్ ఏర్పాటు చేయాలి దానికి గాను ఈ నెల 15 తారీకు ఆఖరి రోజు గా పరిగణించారు. లేనిచో పెనాల్టీ పడుతుం ది అని ప్రతి దుకాణం కి తెలియచేయమని చెప్పారు, ఈ మీటింగ్ లో ఆల్ డిప్యూటీ కమిషనరులు, ప్రశాంతి, శశిరేఖ, సురేష్, కృష్ణ, ప్రదీప్ ఆల్ డిఈ సంస్, ఎస్ ఆర్ పి, ఎస్ ఎఫ్ ఏ రాంకీ సిబంది ఉన్నారు.

# వివేకానందుని అడుగుజాడల్లో నడవాలి...భాస్కర్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద ని అడుగుజాడల్లో నడవాలని కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్ డివిజన్ కు చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు భాస్కర్ రెడ్డి తెలిపారు. సోమవారం వివేకానందుని జయంతిని పురస్కరించుకొని వివేకానంద నగర్ కాలనీలోని ప్రధాన రహదారిలో ఉన్న వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, కాలనీ వాసులు విజయభాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నరసయ్య, సూర్యప్రకాశ్రావు తదితరులు పాల్గొన్నారు.

## పశు గర్భకోశ చికిత్స శిబిరాలు వినియోగించుకోవాలి

- సర్పంచ్ సంగెం చైతన్యరాజు
- 90 పశువులకు పశు వైద్యుల చికిత్స



**యాచారం, జనవరి 12 (ప్రజాజ్యోతి):** రైతుల ప్రయోజనాల దృష్ట్యా పశువులకు ఏ వ్యాధు లు సంక్రమించకుండా పశువైద్యాధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇచ్చేలా ఉండాలని సర్పంచ్ సంగెం చైతన్య రాజు అన్నారు. జిల్లా పశుగణాబి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నానక్ నగర్ లో పశు గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 90 పశువులకు పశు వైద్యులు చికిత్స అందించారు. సర్పంచ్ చైతన్య రాజు చేతుల మీదుగా పశువులకు ఉపయోగపడే మందుల్ని రైతులకి అందజేశారు. శిబిరంలో పశువులకు గర్భకోష వ్యాధులకు కృత్రిమ సాధారణ చికిత్స, నట్టల నివారణ మందులు వేయించారు. సరైన దాణా, పోషకాహారం, యాజమాన్య పద్ధతులపై రైతులకు వైద్యాధికారులు సలహాలు ఇచ్చారు. రైతులంతా పశు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ సూచించారు. ఉప సర్పంచ్ ముత్యాల కిష్టరెడ్డి పశు వైద్యాధికారి డా జి కిరణ్ కుమార్ సిబ్బంది వెంకటేశ్వర్లు, ధూప్ సింగ్, గోపాల మిత్ర మల్లేష్, సూపర్వైజర్ లక్ష్మయ్య, రైతులు పాల్గొన్నారు.

## 117 డివిజన్ మూసాపేట్‌లో కే. ఎర్రస్వామి ఆధ్వర్యంలో తేజ్‌న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ జనవరి 12(ప్రజా జ్యోతి)** 117 డివిజన్ బీజేపీ మూసాపేట్ అధ్యక్షులు కే. ఎర్ర స్వామి ఆధ్వర్యంలో తేజ్ న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే. ఎర్ర స్వామి మాట్లాడుతూ ప్రజాసమస్యలను నిస్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకువచ్చే తేజ్ న్యూస్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజాహితం కోసం పనిచేసే మీడియా సంస్థలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

## ఆశా వర్కర్ల సేవలు వెలకట్టలేనివి

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రైమరి హెల్త్ సెంటర్ లో ఆశా వర్కర్లకు యూనిఫామ్ చీరలను పంపిణి కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఆశా కార్యకర్తలకు డాక్టర్ ఉమా దీపిక, డాక్టర్ అవీస్ అహ్మద్ గార్లతో కలిసి యూనిఫామ్ చీరలను పంపిణీ చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఉన్నత స్థాయిలో నిలుపుటకు తమ వంతు కృషి అందజేయాలని తెలియజేసారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇంటింటికి తిరుగుతూ కోవిడ్ సోకిన వారికి కిట్ అందజేయడంతో పాటు ప్రజల హెల్త్ ప్రొఫైల్ సేకరించడంలో ఆశ కార్యకర్తలు ధైర్యంగా సేవలందించారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, పద్మారావు, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, బస్వరాజ్, ముసలయ్య, మహేందర్ సింగ్, మహేష్ చారీ, ముంతాజ్ బేగం, పిహెచ్సీ నర్స్ శ్యామల, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో మహిళలకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి

### మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యం

### కాంగ్రెస్ నాయకులు ఓబీసీ జాతీయ అధ్యక్షులు గుడ ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ జనవరి 12(ప్రజా జ్యోతి)** జగద్గిరిగుట్ట మగ్దుమ్ నగర్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు రంగోలి ఉత్సవాలు ప్రగతి మహిళా సమైక్య అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బుధాల అమర్ బాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత దేశ సంస్కృతి చాలా గొప్పదని మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలు అన్ని రంగాలలో రాణించాలని లక్ష్యంతో మహిళలు కోటీశ్వరులు కావాలని ఆశయ సాధన తో పని చేస్తున్నారని మహిళలకు ఫ్రీ బస్సు సన్న బియ్యము వడ్డీ లేని రుణాలు పెట్రోల్ బంకులు ఆర్టీసీ బస్సులు ఇప్పిచ్చి మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అభినందనలు గత 40 సంవత్సరాల నుండి మద్దుమ్ నగర్ జగదిరిగుట్టలో ప్రగతి మహిళా సమైక్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ నాయకురాలు జగదిరిగుట్ట కాంగ్రెస్ కాంటెస్ట్ జిహెచ్ఎంస కార్పొరేటర్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ అన్నారు మహిళలు ఉత్సవంగా రంగోలి ముగ్గుల పోటీలు పాల్గొని విజయవంతం చేసిన మహిళలందరికీ హృదయపూర్వక వందనాలు తెలియజేశారు కార్యక్రమంలో జగద్గిరిగుట్ట విద్యు ఉప కేంద్రం ఏ ఈ రాధాకృష్ణారెడ్డి పాల్గొని గృహ జ్యోతి విద్యుత్తు మహిళలు ఉపయోగించుకోవాలని విద్యుత్ పరికరాలు జాగ్రత్త వాడుకోవాలనిఅన్నారు మహిళ లు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి మహిళల రక్షణ కోసం కవచాలుగాపోలీ సులు నిలబడు తారు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి వెంకటేష్ జగద్గిరి గుట్ట రంగోలి రంగోలి ముగ్గుల పోటీలో ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశం మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీసులు కవచంగా నిలబడతారని అండగా ఉంటారని అన్నారు గ్రామీణ ప్రాంతం నుండి వచ్చినవాళ్లు గ్రామాలకు వెళ్లేటప్పుడు విలువైన వస్తువులు ఇంట్లో పెటకుండా జాగ్రత్త పడాలని ప్రయాణం చేసేటప్పుడు బంగారు ఆభర ణాలు డబ్బులు వస్తువులు చిన్నపిల్లలను జాగ్రత్త పెట్టుకోవాలని దొంగల బారిన పడవద్దని వారికి తెలియజేస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి ఏ భాగ్యలక్ష్మి ద్వితీయ బహుమతి వినోద తృతీయ బహుమతి దీప కు నగదు బహుమతులు చీర మెమొంటో అందజేశారు ఈ కార్యక్రమంలో జగదిరిగుట్ట ఎస్సై డి శ్రీవాణి మహిళా నాయకురాలు జై మంగా పి సత్యలక్ష్మి సులోచన గడ్డమీది కలమ్మ లక్ష్మీ తిరుపతమ్మ రేవంత్ రెడ్డి యువ సేన సాయి ప్రవీణ్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ బండి యాదగిరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మాదాపూర్ శిల్పారామంల సంక్రాంతి సంబరాలు



**శేరిలింగంపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు రేపటినుండి ప్రారంభమవుతున్నాయి. గంగిరెద్దులు, హరిదాసుల, బుడబుక్కల, జంగమదేవరులు పిట్టలదొర మొదలైన జానపద కళాకారులూ సందర్శ కులకు నాలుగు రోజులు అందుబాటులో ఉంటారు. ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం యంపీ థియేటర్ లో ఏర్పాటు చేయడం జరిగాయి. 13వ జనవరి రోజున శ్రీ కళాకృష్ణ బృందం స్వర నర్తనం, 14వ జనవరి రోజున బోగి పండుగ పురస్కరించుకొని పదకొండు సంవత్సులు లోపు చిన్న పిల్లలకి బోగి పళ్ళ ఉత్సవం నిర్వహించడం జరుగుతుంది. ఆసక్తి గల వారు పిల్లలను తీసుకొచ్చి బోగి పళ్ళ ఉత్సవం లో పాల్గొనవచ్చు తాడేపల్లి సుబ్బలక్ష్మి బృందం భోగి, సంక్రాంతి పాటలు ఆలపిస్తారు, రేణుక ప్రభాకర్ బృందం గోదా కళ్యాణం నృత్య రూపకం, పాతాళ భైరవి సురభి నాటకం, 15 వ జనవరి రోజున కుమారి ఆశ్రిత షిండే బృందం గోదా కళ్యాణం ఒగ్గు ప్రవీణ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన, 16వ జనవరి రోజున గౌతమీ బృందం గోదా కళ్యాణం నృత్య రూపకం ప్రదర్శనలు ఏరాటు చేయడం జరిగాయి. సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆస్ట్రేలియా నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి సిమ్రాన్ నాగరాజ నృత్య ప్రదర్శన మరియు బెంగళూరు నుండి విచ్చేసిన విద్వాన్ డాక్టర్ సాగర్ బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, నారాయణతేయ్ నమో నమో, బ్రహ్మమొక్కటే, శ్రీరామ నీ నామ, వేంకటాచల నిలయే , తిరుప్పావై, మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.



# అంతర్జాతీయ సెయిలింగ్‌లో హైదరాబాద్ సెయిలర్ల సత్తా

### -చెన్నై అంతర్జాతీయ రెగట్టాలో 4 పతకాలతో సరికొత్త రికార్డు



**హైదరాబాద్, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** చెన్నై వేదికగా జరిగిన అంతర్జాతీయ సెయిలింగ్ రెగట్టాలో హైదరాబాద్‌కు చెందిన యువ సెయిలర్లు అద్భుత విజయాలను నమోదు చేశారని 'ది యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ణ కోచ్ కోచ్ సుహీమ్ షేక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 7 దేశాల నుంచి 48 మంది అగ్రశ్రేణి సెయిలర్లు పాల్గొన్న ఈ పోటీలో నగర క్రీడాకారులు ఒక స్వర్ణం, రెండు రజతాలు, ఒక కాంస్య పతకాన్ని సాధించి అంతర్జాతీయ స్థాయిలో భారత్ గర్వపడేలా చేశారు. ఒకే అంతర్జాతీయ పోటీలో హైదరాబాద్‌కు 4 పతకాలు రావడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ పోటీలో సికిం దాబాద్ కు చెందిన 14 ఏళ్ల రవి కుమార్ బొన్నెలు స్వీడన్, ఐర్లాండ్,



మలేషియా వంటి దేశాల సెయిలర్లతో పోటీపడుతూ చివరి రేసులో అండర్-15 బాలుర విభాగంలో కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. రసూల్‌పురాకు చెందిన నిర్మాణ కార్మికుని కుమారుడైన మణిదీప్ పేర్కట్ల అండర్-18 బాలుర విభాగంలో స్వర్ణ పతకం సాధించాడు. బాలికల విభాగంలో సికింద్రాబాద్ క్లబ్‌కు చెందిన సెయిలర్ శృంగారి రాయ్ ఐర్లాండ్ క్రీడాకారిణితో పోటీపడి రజత పతకం గెలుచుకుంది. స్కిఫ్ క్లాస్ విభాగంలో యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్‌కు చెందిన గోవర్ధన్ పల్లా రా రజత పతకం సాధించాడు. ఈ నలుగురు విజేతలు ఏప్రిల్‌లో చైనాలోని సాన్యాలో జరగబోయే ఆసియా బీచ్ గేమ్స్‌లో భారత్ తరపున పాల్గొననున్నారు.

# కైతలాపూర్ లో ఘనంగా ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు




**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** కైతలాపూర్ సేవాలాల్ కమ్యూనిటీ హాల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ, సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా వసుంధర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్, స్వామి వివేకానంద జయంతి, స్వర్గీయ పిజెఆర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ రోషిని జష్వాల్, తెలంగాణ రాష్ట్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి స్పోక్స్ పర్సన్ సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ చంద్రిక, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్ వేణు, కర్క పెంటయ్య, ప్రతాప రెడ్డి, తూము వినయ్, శేఖర్ గౌడ్, కృష్ణా రాజ్ పుత్, సేవాలాల్ తాండ అధ్యక్షులు శంకర్, కృష్ణ, కిషన్, భరత్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిట్టా సుశీల్ కుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సలీం, కుకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సిటి అపార్ట్మెంట్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

## - విజేతలకు చీరలు బహుమతిగా అందజేసిన బాలింగ్ లక్ష్మి గౌతమ్ గౌడ్

**శేరిలింగంపల్లి,జనవరి 12 (ప్రజాజ్యోతి):** హఫీజ్ పేట డివిజన్ లో గల ప్రజా సిటీలో అపార్ట్మెంట్స్లో వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు విజేతలకు చీరలను బహుమతిగా ప్రదానం చేసిన బాలింగ్ లక్ష్మి గౌతమ్ గౌడ్. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రజా సిటీలో నివాసితుల కోసం ఘనంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బాలింగ్ లక్ష్మి గౌతమ్ గౌడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు ఉత్సాహంగా పాల్గొని, తమ ప్రతిభతో రంగురంగుల ముగ్గులను తీర్చిదిద్దారు. సంప్రదాయబద్ధంగా వేసిన ఈ ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీలను పరిశీలించిన అనంతరం, బాలింగ్ లక్ష్మి గౌతమ్ గౌడ్ విజేతలకు చీరలను బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బాలింగ్ లక్ష్మి గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ...మన తెలుగు సంస్కృతి,సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక. ముఖ్యంగా మహిళలు తమ ఇంటి ముందు వేసే ముగ్గులు లక్ష్మీదేవికి ఆహ్వానం పలుకుతాయి. ఇలాంటి పోటీలు



నిర్వహించడం ద్వారా మన సంప్రదాయాలను తర్వాతి తరాలకు అందించడమే కాకుండా,కాలనీ వాసుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయి. పోటీలో పాల్గొన్న మహిళలందరినీ అభినందిస్తున్నాను,అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజా సిటీ అసోసియేషన్ సభ్యులు,కాలనీ పెద్దలు మహిళలు శివ నాగమణి,సురేఖ,రమ్య, శారద, శివకుమారి,మాధవి,మౌనిక,శృతి, కుమారి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోటీలు నిర్వహించిన నిర్వాహకులకు,బహుమతులు అందజేసిన అతిథులకు కాలనీ నివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్నూరు కాపు సంగం పటేల్స్ ఐటి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డెగల సతీష్ నియామకం



**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** మున్నూరు కాపు సంగం పటేల్స్ ఐటీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డెగల సతీష్ను నియమిస్తూ, పటేల్స్ సంగం రాష్ట్ర అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్, సీనియర్ నాయకులు కొత్త లక్ష్మణ్ పటేల్ లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డెగల సతీష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఐటీ రంగంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ విశేష అనుభవాన్ని సంపాదించానని తెలిపారు. ప్రస్తుతం మున్నూరు కాపు సమాజానికి చెందిన అనేక మంది యువత ఐటీ ప్రొఫెషనల్స్గా దేశ విదేశాల్లో స్థిరపడుతున్నారని, వారందరినీ ఒక వేదికపైకి తీసుకొచ్చి సమన్వయం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. త్వరలో ఐటీ రంగంలో పనిచేస్తున్న మున్నూరు కాపు ప్రొఫెషనల్స్తో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఇంజినీరింగ్ పూర్తి చేసిన యువతకు ఐటీ ఉద్యోగాలపై అవగాహన కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు, కెరీర్ గైడెన్స్ సెషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఐటీ రంగంలో అవకాశాలు, స్కిల్ డెవలప్మెంట్ ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్కు, సహకరించిన జీఎంఏ కన్వీనర్ సంగని, రజినీకాంత్ పటేల్కు, కొత్త లక్ష్మణ్ పటేల్కు డెగల సతీష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంగం నాయకులు, ఐటీ విభాగ ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని డెగల సతీష్కు శుభాకాంక్షలు తెలిపారు.

# కుషాయిగూడలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి..

**కాప్రా, జనవరి 12 (ప్రజాజ్యోతి)** జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని, భారత దేశ కీర్తి పతాకాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు శ్రీ స్వామి వివేకానంద జయంతిని కుషాయిగూడ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. కుషాయిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షులు చల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వామీజీ చూపిన మార్గంలో యువత నడవాలని, “బలమే జీవనం, బలహీనతే మరణం” అనే ఆయన సందేశాన్ని ప్రతి ఒక్కరు జీవితంలో అమలు చేయాలని ఆకాంక్షించారు. అలాగే “హిందువునని గర్వించు – హిందువుగా జీవించు” అనే స్వామీజీ నినాదాలను స్మరించుకుంటూ భావితరానికి ఆయన ఆలోచనలు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ గౌడ్, డి నాదం, ఉప్పల్ అసెంబ్లీ మీడియా కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్, ఆర్ వెంకటేశ్వర్లు, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, లక్ష్మి నారాయణ, అశోక్, గణేష్ గౌడ్, బ్రాహ్మచారి, దయానంద్, బోల శ్రీనివాస్, అశోక్, వెంకటేష్ యాదవ్, హరినాయక్ సహదేవ్ గౌడ్, శ్రీకాంత్, భరత్, శ్రీశైలం, విద్యాసాగర్, రత్నపురం వెంకటేష్, వి.రాంబాబు, బండారి అనిల్, కిరణ్ మహిళా నాయకురాలు చంద్రకళ, కళావతి, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొని స్వామీజీ బోధనలను స్మరించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పి జనార్దన్ రెడ్డి జయంతి వేడుకలు పేదలకు పర్వదినం: అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,జనవరి 12 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజలకు పరిచయం అవసరం లేని పేరు పి.జనార్దన్ రెడ్డి. నాడు ప్రతి పేదవాడికి నివాసం ఉండాలని, సొంతింటి కల నెరవేర్చడం కోసం ప్రజల పక్షాన స్వపక్షలోనైనా విపక్ష నాయకుడై వేల ఎకరాల భూములను పేదలను అందించిన మహా నాయకుడిగా, మహానగరానికి తాగునీటిని అందించి నగరానికి భగీరదుడైనాడని, కార్మిక లోకానికి ఎనలేని సేవలందించి కార్మిక దేవుడిగా ప్రజలందరూ పీజేఆర్ అంటూ హక్కున చేర్చుకొన్నారని పీజేఆర్ జయంతి సందర్భంగా పలు చోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని కొనియాడారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ సామెల్ కార్తీక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గఫూర్,ఆజాం యువజన,విదార్థి విభాగాల నాయకులు శ్రీకాంత్,మహేందర్,లవ కుమార్,వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు అద్భుత క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

## - సిఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై మధు

## - ఎంపిపిఎల్ సీజన్ - 5 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**యాచారం, జనవరి 12 (ప్రజాజ్యోతి):** స్వామి వివేకనంద జయంతి, సంక్రాంతిని పురస్కరించుకుని మల్కీజ్ గూడలో సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై మధు.. వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఎంపిపిఎల్ సీజన్ – 5 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం సిఐ మాట్లాడారు. స్వామి వివేకానందుడి ఆశయాలని స్మృతుల్ని గుర్తు చేసుకుంటూ ...యువత అందరూ స్వామి వివేకానందని ఆదర్శముగా తీసుకోవా లని యువ శక్తి దేశప్రగతికి మూలమని ఆత్మ విశ్వసము క్రమశిక్షణతో కూడిన యువతే ఈ దేశానికి అసలైన సంపద అని చెప్పారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచి అలవాటులను అలవర్చుకోవాలన్నారు. సెల్ఫోన్లకు ప్రాధాన్యత ఇవ్వకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. వీలైనంతగా సమాజ చైతన్యం కలిగించే కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. రోడ్డు భద్రత వారోత్సవాల దృష్ట్యా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. క్రీడల్లో అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రాణించాలన్నారు. సర్పంచ్ డేరంగుల.శంకర్, ఉప సర్పంచ్ రెడ్డమోని శిరీష వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్, మాజీ వార్డ్ మెంబర్ల ఫోరమ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొలను అనంత్ రెడ్డి, బోడ అబ్బయ్య, లింగారెడ్డి, క్రికెట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటెల రాజేందర్ను కలిసిన నాగార్జున నగర్ కాలనీ కమిటీ..



**కాప్రా, జనవరి 12 (ప్రజాజ్యోతి)** మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ను నాగార్జున నగర్ కాలనీ కమిటీ అధ్యక్షుడు యావపురం రవి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం శామీర్పేటలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగార్జున నగర్ కాలనీలో 1.5 కిలోమీటర్ల మేర అండర్గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, 2 కిలోమీటర్ల సీసీ రోడ్డు పునర్నిర్మాణానికి సహకరించాలని కోరుతూ ఎంపీకి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, నాగార్జున నగర్ కాలనీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యా లెండర్ను ఎంపీ ఈటెల రాజేందర్కు అందించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎంపీ గారు కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి మొగిలి కరుణాకర్ రెడ్డి, కోశాధికారి బొల్లంపల్లి శ్రీకాంత్ రెడ్డి, సహాయ కోశాధికారి సాయి వివేక్, సంయుక్త కార్యదర్శి మేడిపల్లి శ్రీశైలం, ఎస్. నాగరాజు గౌడ్, కార్యనిర్వహణ కార్యదర్శి ఎం.డి. జహంగీర్ పాష తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ సేవలు చిరస్మరణీయం....

### ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత నేత పి జనార్దన్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అ-రకుపూడి గాంధీ అన్నారు. సోమవారం పిజిఆర్ జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి డివిజన్ అస్బస్టస్ కాలనీ పాపిరెడ్డి నగర్ రోడ్ నెం. 13,14 బ్లాక్.. సి లోని పీజేఆర్ విగ్రహం వద్ద పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడుతూ కేకును కట్ చేసి పిజిఆర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయినేని చంద్రకాంత్ రావు, ఏకాంత్ గౌడ్, అస్బెస్టార్స్ కాలనీ అధ్యక్షుడు నరేష్ ముదిరాజ్ తో పాటుగా జిల్లా గణేష్, పీజేఆర్ అభిమానులు, నేతలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకెళ్లాలి

### పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** స్వామి వివేకానంద జయంతి వేడుకలు శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్ లో స్వామి వివేకానంద విగ్రహం దగ్గర జయంతి వేడుకలకు పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ స్వామి వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలని, స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ సీనియర్ నాయకులు చంద్రకాంతరావు, సంజీవరెడ్డి పాల్గొని వివేకానందునికి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, జి ప్రసాద్, మల్లయ్య, విద్యా కల్పన, ఏకాంత గౌడ్, శ్రీధర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** ఏఐసీసీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఆదివారం మూసాపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరయ్యారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంచిపెట్టారు. వసుంధర ఆస్పటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రియాంక గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి పునర్ వైభవాన్ని సంతరించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, తూము వేణు, శేరి సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, దినేష్ కుమార్, తూము వినయ్, కృష్ణ రాజ్ పుత్ ,కిట్టు, సలీం, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

### - రామిడి వెంకట్ రెడ్డి మేడ్చల్ జిల్లా జాగృతి అధ్యక్షులు



**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** గత నెలలో మేడ్చల్ లో జనం బాట లో భాగంగా పర్యటించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేద ప్రజలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో జరుగుతున్న అన్యాయం పై గళం విప్పారు. పేదలకు కనీసం పెన్షన్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లను కేటాయించక పోవడం చాలా బాధాకరం. నాలుగు రోజులు మేడ్చల్ లో పర్యటించిన నేను ఏ నియోజకవర్గంలోనైనా ఎలాంటి అభివృద్ధి జరగపోవడం గమనార్హం. ఎందుకు ఇలాంటి చేతకాని హామీలు పేద ప్రజలకు చెప్పి వారి ఓట్లు దండుకుంటారు. నాకు ఎంతో మంది పేద ప్రజలు ఇక్కడ నివసిస్తున్నటువంటి వారు వినతి పత్రాలు అందజేశారు. ఆ విషయంపై వారి గోడును మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో పత్రాలను సమర్పిస్తారని అన్నారు. అలాగే మేడ్చల్ జిల్లా జాగృతి అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జనం బాటలో ఉన్నపుడు మేము తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మేము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం అని చెప్పామని, ఈ యొక్క పేద ప్రజలు ఎవరైతే పెన్షన్ రాణి వారు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు రాణి వారి వినతి పత్రాలను జోడించి మా వినతి గా కలెక్టర్ మను చౌదరి కలిసి వారికీ వినతి పత్రం సమర్పించామని అన్నారు. వారు సానుకూలంగా స్పందించి మీ యొక్క వినతి మాకు ఎంత తొరగా వీలైనంత వరకు మేము ప్రయత్నిస్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జాగృతి యూత్ అధ్యక్షులు కోటేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం యువత ఆధ్వర్యంలో 2కే రన్

### - గాండ్లగూడ నుండి తిరుమలేశుని గుట్ట వరకు ర్యాలీ

### - వివేకానందుని ఆశయాలు తెలపడమే 2కే రన్ ఉద్దేశం



**యాచారం, జనవరి 12 (ప్రజాజ్యోతి):** 'జాతిని జాగృతం చేసిన వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని స్థానిక యాచారంలో 'యూత్ ఫర్ నేషన్ దేశం కోసం యువత ఆధ్వర్యంలో 2కే రన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువత నుండి విశేష స్పందన లభించింది. గాండ్లగూడ నుండి తిరుమలేశుని గుట్ట వరకు సాగిన ఈ ర్యాలీలో యువకులు అందరూ 'వందేమాతరం.. మన నినాదం', 'భారత్ మాతా కి జై' అంటూ చేసిన నినాదాలతో పరిసరాలు మార్మో గాయి. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ మేతరి అనంతసాయి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం గీతం ఎలాగైతే ప్రజలను ఏకం చేసిందో, ఇప్పుడు వివేకానందుడి స్ఫూర్తితో యువత దేశాభివృద్ధిలో అదే విధంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 150 ఏళ్ల వందేమాతరం స్ఫూర్తిని, వివేకానందుని ఆశయాలను నేటి తరానికి తెలియజెప్పడమే ఈ రన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అధిక సంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు.

# వివేకానందుని జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

### - శ్రీ చైతన్య డిగ్రీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేఖర్

### - చైతన్య కళాశాలలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):** వివేకానందుని జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని శ్రీ చైతన్య డిగ్రీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ అన్నారు. సోమవారం స్వామి వివేకానంద 163 వ జయంతిని కళాశాలలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ మాట్లాడుతూ... వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. మనమంతా దేశ నిర్మాణం కోసం సమాజం కోసం పని చేయాలని సూచించారు. విద్య ద్వారానే చైతన్యం సాధ్యమని విద్యార్థులంతా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి జాగ్రత్తలు వహించాలన్నారు. స్వామి వివేకానందుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మనోహర్ రెడ్డి శ్రీకాంత్ ముదిరాజ్ శ్రీరామ రఘుపతి రెడ్డి కళాశాల యాజమాన్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తా

### - నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

### - నాగారం నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులను సన్మానించిన - మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, జనవరి 12,(ప్రజా జ్యోతి)** నాగారం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం మండలం పరిధిలోని నాగారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండారి లింగం ముదిరాజ్ గెలుపొందిన సందర్భంగా ఉప సర్పంచ్ మంచే చంద్రకళ పాండు యాదవ్ వార్డు సభ్యులను మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అభినందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి లింగం ని అలాగే వార్డు సభ్యులను గెలిపించినందుకు నాగారం గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు, నాగారం గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు, అలాగే రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసిల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికై జడ్పీ నిధులు అవసరమని జెడ్పిటిసిలను గెలిపించుకోవడం ద్వారా జిల్లా పరిషత్ నుండి అధిక నిధులు తెచ్చుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో నడపవచ్చు అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల మంజూరు కై కమిషన్లు ఇవ్వాలని వేధిస్తున్న అధికారులపై మండిపడ్డారు, ఈ విషయమై కలెక్టర్ గారితో మాట్లాడతానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా జివామె సంక్రాంతి వేడుకలు

## -స్త్రీల భిన్నమైన దుస్తులని పరిచయం చేసిన శ్రద్ధా దాస్



**హైదరాబాద్, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** మకర సంక్రాంతి పండగ స్ఫూర్తిని సమకాలిక ఫ్యాషన్, రిటైల్ అనుభవాల్లో మిళాయించి, భారతదేశపు నెంబర్ వన్ లాంజరీస్, ఇంటిమేట్ వేర్ బ్రాండ్ అయిన జివామె, హైదరాబాద్ లోని నెక్స్ట్ గల్లెరియా మాల్ లోని తన దుకాణంలో నిర్వహించిన ఉత్సాహభరితమైన ఇన్ స్టోర్ వేడుకలను ప్రముఖ సినీ నటి శ్రద్ధా దాస్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారని జివామె బ్రాండ్ మార్కెటింగ్ హెడ్ దామన్ బలి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ 2011లో జివామె భారత దేశపు తొలి ఆన్ లైన్ ఫిట్ కోడ్ ను ప్రారంభించి, మొదటిసారిగా మ్యూజియం ఆఫ్ బూబ్స్ వంటి కేంపెయిన్లని నిర్వహించిందని గుర్తు చేశారు. కొనుగోలుదారులకి శ్రద్దా దాస్ జనవరి 30వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్న జివామెస్ గ్రాండ్ లాంజరే ఫెస్టివల్ గురించిన ప్రత్యేకమైన ప్రీవ్యూని అందించారని తెలిపారు. లోదుస్తులు, షేప్ వేర్, స్లీప్ వేర్, లాంజ్ వేర్, అథ్లెయిస్యూర్ వంటి జివామె వారి వైవిధ్య భరితమైన పోర్టుఫోలియోని ప్రదర్శించినట్లు తెలిపారు. శ్రద్ధాదాస్ మాట్లాడుతూ హైదరాబాద్ వంటి నగరాల్లో మకర సంక్రాంతి వంటి పండగల సందర్భంగా మహిళలతో కలిసి దీన్ని వేడుక చేసుకోవడం ముఖ్యం అని అన్నారు.

# ఓటర్ల తుది జాబితా ప్రకటించిన అలియాబాద్ కమిషనర్



**శామీర్ పేట్, జనవరి 12,(ప్రజాజ్యోతి)** అలియాబాద్ మున్సిపాలిటీ ఓటర్ల తుది జాబితాను సోమవారం మున్సిపాలిటీ కమిషనర్ చంద్రశేఖర్ ప్రకటించారు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019లోని సెక్షన్ 11, 12 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారి చేసిన ఆదేశాలకు అనుగుణంగా,అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20వార్డులకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను (వార్డుల వారిగా) ప్రకటించి ప్రచురించారు. ఈ తుది ఓటర్ల జాబితాను మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం, కీసర ఆర్డీఓ కార్యాలయం, శామీర్ పేట్ తహశీల్దార్ కార్యాలయం, అలియాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలలో అందుబాటులో ఉంటాయని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, టిపిఓ వికాస్,ఆర్ ఓ వేణుగోపాల్,ఆర్ఐ విజయ్ కుమార్,శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటించండి

## - కల్వకుర్తి జేఏసి చైర్మన్ సదానందం గౌడ్

**తలకొండపల్లి జనవరి12 (ప్రజాజ్యోతి):**
కల్వకుర్తి నియోజకవర్గాన్ని 15మండలాలతో కూడిన జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమనేత,కల్వకుర్తి జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. భిన్న మతాలకు విభిన్న మతాలకు నిలయమై సకల రాజవంశాలు చక్కగా పరిపాలించిన ప్రాంతం మన కల్వకుర్తి అని స్వాతంత్ర సమరయోధులు,కవులు,కళాకారులు,వాగేయకారులు,ఉద్యమకారులు,శాస్త్రవేత్తలు,చరిత్రకారులు,ఉద్దండ రాజకీయ నేతలు,క్రీడాకారులు,భక్తి సేవా తత్పరులకు కల్వకుర్తి నిలయంగా వెలసిందని సదానందం పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటాలు సాయుధ రైతాంగా పోరాటాలు,తెలంగాణ విద్యార్థి ఉద్యమం,కరువు వ్యతిరేక పోరాటాలు,మలిదశ తెలంగాణ ఉద్యమం,ఆర్డీవో సాధన ఉద్యమం,కేఎల్ఐ నీళ్ళ పోరాటాలు,సామాజిక ఉద్యమాలతో కల్వకుర్తి ప్రాంతం ఎంతో చైతన్య పొందిందని ఆయన తెలిపారు

**కల్వకుర్తి జిల్లా కావలసిన లక్షణాలు**

విద్యా,వైద్య రంగంలో అభివృద్ధి. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రత్యేకత శుద్ధతో ఉంటుంది. వ్యవసాయ రంగంలో నిత్య నూతన అభివృద్ధి. మూడు జాతీయ రహదారులు కలిపే కూడలిగా కల్వకుర్తి కలదు. హైదరాబాదు నుండి శ్రీశైలం,హైదరాబాదు నుంచి తిరుపతి,కోదాడ నుంచి రాయచూరు వెళ్లే 3జాతీయ రహదారులు కల్వకుర్తి పట్టణ కేంద్రంగా వెళుతున్నాయి . 3రాష్ట్రాలను ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,తెలంగా రాష్ట్రాలను కలుపుతూ నేషనల్ హైవే కనెక్టివిటీ కలదు. త్రిబుల్ ఆర్ రోడ్డుకు అతి దగ్గరలో కల్వకుర్తి పట్టణం కలదు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ ఫోర్ట్ 70 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. భవిష్యత్తులో మరో గొప్ప విద్య,వైద్య,వాణిజ్య వ్యాపార కేంద్రంగా కల్వకుర్తి నిలువ బోతుందని అన్నారు నిస్వార్ధ రాజకీయ నాయకులు,అభివృద్ధి కోసం పాటుపడే ఉద్యమకారు లు,ఇతరులు మేలు కోరే ప్రజలు ఈ ప్రాంతంలో కలరు. సీనియర్, జూనియర్ సివిల్ కోర్టులు కలవు. ఇలా కల్వకుర్తి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది గతంలో 6,7,8 మండలాలతో జిల్లా చేశారు. ఇప్పుడు గౌరవ సియం రేవంత్ రెడ్డి ఆద్వర్యంలోని ఈ ప్రజా ప్రభుత్వము 15 మండలాలతో కల్వకుర్తి జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు..



# దేవేందర్ నగర్ కాలనీ ఎన్నిక చెల్లదు

## - కాలనీ ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్

**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** ఒక వర్గం తన ఇష్టానుసారం కాలనీ ప్రధాన కార్యదర్శికి ఎలాంటి సమాచారం లేకుండా కాలనీ ఎన్నికలకు వెళ్ళడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఈ ఎన్నిక చెల్లదని దేవేందర్ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్ స్పష్టం చేశారు. బోడుప్పల్ సర్కిల్ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా జరిగిన ఈ ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, సరైన నోటీసులు ఇవ్వకపోవడం వంటి లోపాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలు ప్రజల ప్రజ్ఞాపరమైన ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా మారుతాయని, అందుకే ఈ ఎన్నికలు చట్టబద్ధం కాదని ఆయన నొక్కి చెప్పారు.



# కైతలాపూర్ లో నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయానికి శంకుస్థాపన చేసిన రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో కూకట్ పల్లి కైతలాపూర్ లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. మంత్రికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ద్వారా ఈ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు త్వరిత గతిన సేవలు అందటంతో పాటు రిజిస్ట్రేషన్లు వేగంగా పూర్తవుతాయని పేర్కొన్నారు. ఇది స్థానిక ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

# అత్యధిక 1666 నాన్ స్టాప్ ఇండియన్ పుషప్స్ తో ప్రపంచ రికార్డు

## -లంక అశ్వని కుమార్ పాత్రుడుకి భారత్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం కల్పించిన లయన్ డాక్టర్ కె.వి.రమణారావు




**హైదరాబాద్, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** జ్యోతి రంజన్ నెస్ట్, హైదరాబాద్ లో, అత్యధిక 1666 ఇండియన్ పుష్ అప్స్ నిర్విరామంగా(నాన్ స్టాప్) కేవలం 85.30 నిమిషాల్లో చేసి భారత్ వరల్డ్ రికార్డ్స్ లో లంక అశ్వని కుమార్ పాత్రుడు చోటు సంపాదించాడని భారత్ వరల్డ్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ లయన్ కె.వి.రమణారావు తెలిపారు. ప్రపంచ రికార్డు నమోదు పత్రాన్ని, మెడల్, మెమెంటోను లంక అశ్వని కుమార్ పాత్రుడుకి అతిథులు ప్రముఖ నిర్మాత బెక్కెం వేణుగోపాల్, ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, పి.ఆర్.ఓ ధీరజ అప్పాజీల సమక్షంలో సంస్థ నేషనల్ కో–ఆర్డినేటర్ లయన్ డాక్టర్ కె.వి.రమణారావు అందజేశారు. మణికొండలోని డాలర్ హిల్స్ జ్యోతి రంజన్ నెస్ట్ లో జరిగిన ఈ కార్యక్రమానికి నల్లు ఉమా జ్యోతి సహకారం అందించగా ప్రముఖ ఆర్కిటెక్ట్ శ్రీరామ్ నందా, దర్శకుడు, నిర్మాత ప్రణవ స్వరూప్ లు అతిథులుగా పాల్గొన్నారు.

# నక్షబాట కబ్జాపై తలకొండపల్లి తహసీల్దారుకు వినతి



**తలకొండపల్లి జనవరి12 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని బదునాపూర్ గ్రామ శివార్లలో నిర్దవెల్లి ,లేమామిడి గ్రామాలకు వెళ్ళే నక్షబాటను కొంతమంది రైతులు కబ్జా చేసారని సోమవారం తలకొండపల్లి తహసీల్దారుకు గ్రామ రైతులు వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ. . బదునాపూర్ శివార్లలో నుండి నిర్దవెల్లి,లేమామిడి గ్రామాలకు ఉన్న నక్షబాట ఆక్రమనకు గురికావడం జరిగిందన్నారు. నక్షబాట ఆక్రమణపై రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. కొంతమంది రైతులు నక్షబాటకు వ్యతిరేకంగా తమ పట్టా పొలాల నుండి 10ఫీట్ల రోడ్డు ఇష్టానుసారంగా ఎర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలా 10ఫీట్ల రోడ్డు వలన పంటపొలాలకు వరికోత మిషన్లు ఇతరేతర పంట పనులకు మిషనరీలు రాలేని పరిస్థితి నెలకొందని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నక్షబాట సమస్యను వెంటనే పరిష్కరించాలని తలకొండపల్లి తహసీల్దారును బదునాపూర్ గ్రామ రైతులు కోరారు. ఈ సందర్భంగా తహసీల్దారు సానుకూలంగా స్పందించి త్వరలోనే నక్షబాట హద్దులు గుర్తిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బదునాపూర్ 12వ వార్డు సభ్యులు నాయిని లక్ష్మీకాంత్ గౌడ్,తోటపల్లి వెంకటయ్య,మల్లయ్య,మైసయ్య, రాములు,శేఖర్,వెంకటయ్య, అనిల్,శివశంకర గౌడ్,చెన్నకేశవులు, శంకరయ్య,కుమార్,వెంకటయ్య తదితరులున్నారు

# మున్నూరుకాపుల ఎదుగుదలకు కృషి చేస్తా

**- జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగ్ రావు పటేల్**



**శామీర్ పేట్, జనవరి 12,(ప్రజాజ్యోతి)** మున్నూరుకాపుల అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తానని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగ్ రావు పేర్కొన్నారు. సోమవారం అలియాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో మున్నూరు కాపు సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్నూరుకాపులు ఐక్యంగా ఉండాలన్నారు. జనాభా ప్రాతిపదికన మున్నూరు కాపులు రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్నప్పటికీ రాజకీయపరంగా వెనుకబడ్డారని పేర్కొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

అలియాబాద్ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలియాబాద్ మున్సిపాలిటీ మున్నూరు సంఘం అధ్యక్షుడుగా తోట లక్ష్మణ్ పటేల్, ఉపాధ్యక్షుడుగా గోసుల కర్ణాకర్ పటేల్, కోఆర్డినేటర్ గా శ్యాం పటేల్, సలహాదారులుగా వైల ఎల్లయ్య, వైల పెద్ద నర్సింగ్ రావు, వైల చిన్న నర్సింగ్ రావు, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఆల్వాల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం




**బోయిన్ పల్లి, జనవరి 12,(ప్రజా జ్యోతి):** ఆల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరా గాంధీ విగ్రహం జంక్షన్ వద్ద రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏసిపి శంకర్ రాజ్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్వేజన ఫౌండేషన్, డా. గురవ రెడ్డి, ఎం.డి., కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ నేతృత్వంలో వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా చేపట్టారు. మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ జంక్షన్లలో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించడం, ప్రమాదకర డ్రైవింగ్‌ను తగ్గించడమే లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమం చేపట్టారు.

# ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**- పశు వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్**



**తలకొండపల్లి జనవరి 12 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసే ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకొని తమ పశువులను సీజనల్ వ్యాధుల నుంచి కాపాడుకోవాలని తలకొండపల్లి పశువైద్య అధికారి డాక్టర్ విజయకుమార్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పూల్ సింగ్ తాండాలో మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క శిబిరంలో గర్భకోశ వ్యాధులు గల పశువులకు చికిత్స చేసి అవసరమైన మందులు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఎదకు వచ్చిన పశువులకు కృత్రిమ గర్భధారణ మరియు దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాత్లవత్ శీను నాయక్, ఉప సర్పంచ్ జప్లావత్ సురేష్, వార్డ్ సభ్యులు, పాడి రైతులు, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్ర సూపర్వైజర్ బండ వెంకటేష్, గోపాల మిత్రులు ఎమ్ఎ. సాజిద్, జి రాములు, బి రామకృష్ణ, కే. వినోద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో మంచి స్థాయికి ఎదగాలి

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని 9 రేకుల గ్రామ సర్పంచ్. బీసా కవిత కరుణాకర్ రెడ్డి అన్నారు



**కేశంపేట జనవరి 12 ( ప్రజాజ్యోతి)** కేశంపేట సోమవారం మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో ప్రీమియం లింగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ను గ్రామ సర్పంచ్ బీసా కవితా కరుణాకర్ రెడ్డి .ప్రారంభించారు అదేవిధంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మేదస్సును. దేహ దాడుర్యము తోపాటు స్నేహబంధాలను పెంచుతాయ ని ఆయన అన్నారు క్రీడల్లో యువత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్ఫూర్తిదాయకంగా ఆడి క్రీడలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టే విధంగా ఎదగాలని ఆయన కోరారు గ్రామస్థాయి లో నే కాకుండా జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ మెంబర్. బిసా కరుణాకర్ రెడ్డి. ఉపసర్పంచ్ రవి నాయక్. వార్డు. నెంబరు నరేష్. గుత్తి చంద్రయ్య. కందెన సంతోష. శివయ్య లచ్చిరాం నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వృత్తి శేఖర్ భీమిరెడ్డి సుధాకర్ రెడ్డి తో పాటు కానుగుల గణేష్ బిసా సంజీవరెడ్డి. ప్రశాంత్ రెడ్డి శ్రీధర్ రెడ్డి తంగేళ్లపల్లి శివ. సురేష్ రామచంద్రి గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు

# లింగరావుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేద్దాం

**- గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి**



**తలకొండపల్లి జనవరి 12 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో మండలంలోని అన్ని గ్రామాలలో నూతన పాలకవర్గాలు నిర్మాణం మయ్యాయి. దింతో లింగరావుపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతనా పంచాయతీ కార్యాలయంలో సోమవారం మొదటి గ్రామ పంచాయతీ సమావేశం ఎర్పాటు చేసారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ ఆదాయ వ్యయాలపై, ప్రత్యేక అధికారి పాలన వ్యయాలపై, పారిశుధ్యం, హరిత హారం వంటి ఫలు అభివృద్ధి అంశాలపై సమావేశంలో చర్చించినట్లు సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. లింగరావుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవడం మనందరి బాధ్యతాని ఆయన తెలిపారు. లింగారావుపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటానికి అందరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీకి వచ్చే ప్రతి పైసా కూడా గ్రామ అభివృద్ధికి ఖర్చు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ భూతూ్కరి వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు బొచ్చుపల్లి లక్ష్మీదేవి, మల్లెముగ్గల శ్రీజ, టేకూరిశివలింగం, వెల్దండ రమ్య, రాజమౌనీ భాగ్యలక్ష్మి, టేకురి సుమన్, బూతూ్కరు వెంకట్ రెడ్డి, బండగల్ల జంగయ్య, బొచ్చుపల్లి శేఖర్, రబ్బాని మరియు గ్రామ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కార్పొరేట్లకు లాభం చేకూర్చేలా బిజెపి ప్రభుత్వ చట్టం

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య**

**- విబిజిరామ్ 2025 చట్టం ప్రతుల దహనం**



**యాచారం, జనవరి 12 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పథకంలో పేద ప్రజలకు అండగా ఉంటున్న మహాత్మా గాంధీ పేరున ఉన్న ఉపాధి హామీ 2005 చట్టం రద్దుచేసి కార్పొరేట్ల బజ్జీలు నింపడానికి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజివిక మిషన్ తేవడం ముమ్మాటికి దుర్మార్గమేనని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజివిక మిషన్ – 2025 జీవో కాపీలను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ నాయకులు దగ్ధం చేశారు. అనంతరం అంజయ్య మాట్లాడారు. 2005 ఉపాధి హామీ చట్టం అమలు బాధ్యత కేంద్ర బిజెపి ప్రభుత్వానిదే అన్నారు. 20 ఏళ్లుగా ఉపాధి హామీ పథకం వలసల్ని నియంత్రిస్తూ కుటుంబ ఆర్థిక స్తోమతల్ని పెంచుతూ కొంతమేర పేదరికం తగ్గించిందన్నారు. గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగించిన ఇలాంటి చట్టాన్ని కార్పొరేట్లకు కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చే దిశగా కేంద్ర బిజెపి ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చిందన్నారు. కొత్త చట్టంతో కూలీలకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. కూలీల పొట్టోలు కొట్టి కార్పొరేట్లకు లాభం చేకూర్చే చట్టాలను తీసుకొస్తే వ్యవసాయ కార్మిక సంఘం కూలీలను ఏకం చేసి ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.

# స్వామి వివేకనంద ఆశయాలను సాధించాలి

**- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**- బిజెపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు**

**చేవెళ్ల జనవరి 12 (ప్రజా జ్యోతి):** స్వామి వివేకానంద ఆశయాలను సాధించాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వామి వివేకా నంద ఆదర్శాలు యువతకు ఆయన ఇచ్చిన సందేశాలు నేటి సమాజానికి ఎంత ముఖ్యమో ఎ ంపీ వివరించారు. యువత దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని స్వామి వివేకానంద బోధనాలను ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపు ని చ్చారు. యువత ఆయన ఆశయ సాధ నకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నేత డాక్టర్ వైభవ్ రెడ్డి, కుంచం శ్రీనివాస్, సామ మాణిక్య రెడ్డి, చీర శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి పత్తి సత్యనారాయణ, విట్ట ల్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాగా వెంకటేష్, అభిషేక రెడ్డి, రవి జయసింహారెడ్డి, ప్రకాష్, యాదయ్య చందు పంతులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి**

**- చేవెళ్లలో పాలియేటివ్ కేర్ సెంటర్ డిప్యూటీ డిఎంహెచ్వో కార్యాలయాన్ని సందర్శించిన డిఎంహెచ్వో**



**చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలిత దేవి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని పాలియేటివ్ కేర్ యూనిట్ డిప్యూటీ డిఎంహెచ్వో కార్యాలయాన్ని సందర్శించారు. పాలియేటివ్ కేర్ సెంటర్లో అందిస్తున్న ఆరోగ్య సేవలను సమీక్షించి పేషంట్లతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలియేటివ్ కేర్ యూనిట్లో దీర్ఘకాల మరియు అంతిమ దశ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సేవలందిస్తున్న వైద్య బృందం కృషిని డిఎంహెచ్వో అభినందించారు. నియమిత హెూం విజిట్స్ నొప్పి నియంత్రణ రోగులు వారి కుటుంబాలకు భావోద్వేగ సహాయం ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ డిఎంహెచ్వో కార్యాలయంలో ప్రసూతి శిశు ఆరోగ్య సేవలు టీకాకరణ ఎన్సిడి స్క్రీనింగ్ వంటి ప్రధాన ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించారు. ఖచ్చితమైన డేటా నమోదు కమ్యూనిటీ అవుట్ రీచ్ ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. చేవెళ్ల ఆరోగ్య సిబ్బంది సేవా స్ఫూర్తిని ప్రశంసించి ఆరోగ్య సేవలు మరింత మెరుగుపరిచేందుకు పరిపాలన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ ఆర్ బి ఎస్ కే వైద్య అధికారి మనోహర్ పాలేటివ్ కేర్ వైద్య అధికారి డాక్టర్ మనీష్ చంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి జనవరి12 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన ఈసారి పెద్ద లక్ష్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందడం జరిగింది. స్థానిక సర్పంచ్ కటికెల శేకర్ యాదవ్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి దహన సంస్కారాలు నిమిత్తం తక్షణ సహాయంగా ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 3వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,ఉపసర్పంచ్ నూకం కోటే శ్వర్,వార్డు సభ్యులు ఇటమోని వెంకటేష్ నాయకులు జంగయ్య,రవి, దశరథం,విట్టల్ తదితరులున్నారు.

# సంచలన వార్త కథనాలతో దూసుకుపోతున్న ప్రజాజ్యోతి


**-రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ సి.నారాయణరెడ్డి అభినందనలు**

**-సీనియర్ జర్నలిస్ట్ దార్ల. శ్రీనివాస్ తో కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ**



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 12 (ప్రజాజ్యోతి)** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ నిత్యం సంచలన వార్త కథనాలను ప్రచురిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్,మెజిస్ట్రేట్ సి. నారాయణ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సోమవారం ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన సీనియర్ జర్నలిస్ట్,ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల శ్రీనివాస్ తో కలసి కలెక్టరేట్ లోని ఆయన చాంబర్ లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ పత్రికలు సమాజంలో నెలకొన్న సమస్యలపై వార్త కథనాలను ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంలో ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక ముందు వరుసలో ఉంటుందన్నారు. నేటి సమాజంలో ఎన్నో అవినీతి,అక్రమాలు,చట్ట విరుద్ధ కార్యకలాపాలు, గంజాయి,మత్తు పదార్థాలు, దొంగతనాలు,దోపిడీలు చోటు చేసుకుంటున్నాయని, వీటన్నిటిని అరికట్టేందుకు జర్నలిస్టులు ఎప్పటికప్పుడు వార్తా కథనాలు రాసి వెలుగులోకి తీసుకువచ్చి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. జర్నలిస్టులు పగలు రాత్రి అనే తేడా లేకుండా ఎండ వాన చలి లెక్కచేయకుండా వార్తలను సేకరిస్తూ సమాజంలో నెలకొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తున్నారన్నారు. సోషల్ మీడియా హల్చల్ చేస్తున్న నేటి రోజుల్లోనూ పత్రికలు తమ హవా కొనసాగిస్తున్నాయంటే అది పత్రికల గొప్పతనం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ ను అభినందిస్తూ అడ్వాన్సుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘ్‌వాల్ నుంచి బహుమతులు స్వీకరించనున్న వర్గల్ నవోదయ విద్యార్థినీవిద్యార్థులు





దాసి రాజేందర్ (ప్రిన్సిపల్)

సిద్దిపేట్ జిల్లాలోని వర్గల్‌లో జవహర్ నవోదయ విద్యాలయకు చెందిన 8 మంది విద్యార్థినీవిద్యార్థులు ఈ నెల 15న న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో జరగనున్న కార్యక్రమంలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ చేతుల మీదుగా బహుమతులు అందుకోనున్నారు. ఈ విషయాన్ని విద్యాలయ ప్రిన్సిపల్ దాసి రాజేందర్ తెలిపారు. 2025 ఫిబ్రవరిలో మహారాష్ట్ర లోని నాగపూర్ జిల్లా జవహర్ నవోదయ విద్యాలయలో 26వ జాతీయ యువ పార్లమెంట్ పోటీలో పాల్గొన్న సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శనను ఇచ్చినందుకు ఈ ఎనిమిది మంది విద్యార్థినీ విద్యార్థులనూ ఎంపిక చేశారని ప్రిన్సిపల్ తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థుల వివరాలు..కుమారి పి.వైష్ణవి– స్పీకర్, మాస్టర్ అభినవ్– ప్రతిపక్షనేత, కుమారి కె. వైశాలి– ఆర్థిక మంత్రి, మాస్టర్ బెన్హార్ పాల్– వ్యవసాయ శాఖ మంత్రి, మాస్టర్ రామ్ చరణ్– పర్యావ రణ శాఖ మంత్రి, కుమారి పి. శ్రీమణి– ప్రతిపక్ష సభ్యురాలు, మాస్టర్ ఆదినాథ్– ప్రధాన మంత్రి, కుమారి టి. నక్షత్ర ప్రతిపక్ష సభ్యురాలు. పోటీలో న్యాయనిర్ణేతలుగా మహారాష్ట్ర విధానమండలి సభ్యులు శ్రీ కృపాల్ తుమానే, నవోదయ విద్యాలయ సమితి పూణే ప్రాంతీయ కార్యాలయం సహాయ సంచాలకులు సంగీత, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ డిప్యూటీ సెక్రటరీ ఎ.బి. ఆచార్య వ్యవహరించారు. వీరు విద్యార్థుల ప్రతిభను, అత్యుత్తమ ప్రదర్శనను అభినందించారు. బహుమతులు అందుకోవడానికి విద్యార్థులు ఈ నెల 13న నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ దాసి రాజేందర్, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు జి.ఎస్.ఆర్. భాస్కర్, ఇంగ్లిషు ఉపాధ్యాయురాలు సుసాన్ జాన్, ఇతర ఉపాధ్యాయుల నాయకత్వంలో న్యూఢిల్లీకి బయలుదేరుతున్నారు. అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బహుమతులను స్వీకరించనున్న విద్యార్థులను మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు హృదయపూర్వకంగా అభినందించారు. ప్రాంతీయ స్థాయి పోటీలో పాల్గొన్నప్పుడే వీరి ప్రతిభను తాను గుర్తించాననీ, వీరు జాతీయ స్థాయిలో తప్పక అత్యుత్తమ ప్రదర్శనను ఇవ్వగలరని ఆనాడే తాను విశ్వసించాననీ ఆయన గుర్తుచేసుకున్నారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థినీవిద్యార్థులను నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ దాసి రాజేందర్, విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ మోహన్ రాథోడ్, ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో పరిణతి చెందిన గొప్ప రాజకీయవేత్తలుగా ఎదిగి, 2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్యసాధనలో భాగస్తులు కావాలని వారంతా ఆకాంక్షించారు.

# గ్రామీణ క్రీడాస్ఫూర్తిని దేశవ్యాప్తం చేయాలి

**- విద్యార్థులకు ఉన్నతమైన లక్ష్యాలు ఉండాలి**

**- వివేకనందుడి చరిత్ర కోసం ఏఐ వాడండి**

**- పెండ్యాలలో 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకనంద కబడ్డీ ఛాలెంజ్ కప్ లో పాల్గొన్న**

**- మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, జనవరి 12,(ప్రజా జ్యోతి)** విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు వెళ్లినప్పుడే ఏదైనా సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం నుండి వివేకనందుడి జయంతి సందర్భంగా మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలో 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకనంద కబడ్డీ ఛాలెంజ్ కప్ ను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మారెడ్డి విద్యార్థులకు క్రీడా స్ఫూర్తితోపాటు ఆధునిక టెక్నాలజీపై అవగాహన ఉండాలని కోరారు. ప్రపంచానికి ఆదర్శప్రాయుడైన స్వామి వివేకనంద చరిత్రను నేటి తరం తెలుసుకోవాలన్నారు. ఏ ఐ ద్వారా వాట్సాప్ ఫీచర్ లో టెక్ట్స్, వాయిస్ మెసేజ్ ఇచ్చిన వెంటనే పూర్తి సమాచారం ఇస్తుందని కిచ్చెన్న సూచించారు. స్కూల్, విద్యార్థులకు అవసరమైన వాటిని ప్రభుత్వం లేదా తన కే ఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు. పేదలు సైతం గొప్పవారిగా మారాలంటే చదువుతోనే సాధ్యమన్నారు. అంతకుముందు మన్సాన్ పల్లి చౌరస్తాలో వివేకనందుడి విగ్రహానికి పూల మాలలు వేసి జయంతిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కళాకారులకు టీ షర్టులు పంపిణీ

**తలకొండపల్లి జనవరి12 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని 15మంది డప్పుకళాకారులకు మాజీ హనుమాన్ దేవాలయ చైర్మన్ ముక్తాల నర్సింహులు గౌడ్ సోమవారం నాయకులతో కలిసి టీ షర్టులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి తమదైన శైలిలో ఎల్లప్పుడూ సేవలు అందిస్తానని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తానని యువకులు వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసచారి,మాజీ ఎంపీటీసీ తిక్కల వెంకటయ్య,కాకి లక్ష్మయ్య,యెన్నం రాజు,కటికెల జంగయ్య,దొరుబాయి జంగయ్య,జంగయ్య,తిక్కల శివ,కృష్ణయ్య,సుబ్బారావు,వినోద్,నిమ్మల కిరణ్,శ్రీను తదితరులు ఉన్నారు.



# ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం గృహజ్యోతి పథకం

**- గృహజ్యోతి పథకం లబ్ది దారులకు శుభాకాంక్షల పత్రాన్ని అందజేస్తున్న డి ఈ గోపాల రావు జంపన ప్రతాప్**



**బోయినపల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి).** ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు గృహజ్యోతి పథకం నిదర్శనంగ నిలుస్తున్నదని అల్ ఇండియా కంటోన్మెంట్ ల ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు . తెలంగాణ ప్రభుత్వం ప్రజల పైన భారాన్ని తగ్గించడం కోసం విద్యుత్ జీరో బిల్ గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నది. ఈ నేపథ్యం లో లబ్ధిదారులకు మరింత చేరువ కావడం కోసం రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు సిబంది లబ్ధిధారుల వద్దకు వెళ్తూ వారికీ నూతన సంవత్సరం సంక్రాంతి శుభాకంక్షలు తెలియజేస్తూ ఈ పథకం కు సంబంధించి ప్రజలలోకి తీసుకువెళ్తూ అవగాహన కల్పిస్తున్నారు ఈ క్రమం లో సోమవారం బోయినపల్లి సెంటర్ పెయింట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బోయినపల్లి డి ఈ గోపాల రావు , అల్ ఇండియా కంటోన్మెంట్ బొర్డుల ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ , ఏడిఈ లు హాక్ , మౌనిక లు హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భాంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ. మన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా, గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు మీ కుటుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నాధీ అని మీరు వాడిన విద్యుత్ బిల్లును ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థలకు చెల్లిస్తోంది అన్నారు ఇప్పుడు విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును పిల్లల చదువు, ఆరోగ్యం మరియు కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. అని తెలిపారు అనంతరం డి ఈ మాట్లాడుతూమీ కుటుంబంతో పాటు రాష్ట్రంలోని 52,82,498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ది పొందుతున్నాయి. ఈ పథకం ప్రారంభం నుండి నేటి వరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు రూ. 3,593 కోట్లు ప్రభుత్వం పూర్తిగా భరించి లబ్దిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు నేరుగా చెల్లించింది. అని అన్నారు ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా, ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటు ంది. ఈ సంక్రాంతి పండుగను మీరు మీ కుటుంబ సభ్యులు మరింత ఆనందోత్సవాలతో జరు పుకోవాలని ఆకాంక్షించారు . కార్యక్రమం లో ప్రకాష్ , నర్సింహా , రాజు , శ్రీనివాస్ , విద్యుత్ శాఖ సిబంది పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**- ప్రముఖ వక్త, సినీ ప్రముఖులు కెవి.ప్రదీప్**

**- వివేకానంద కళాశాలలో స్వామి వివేకానంద 164వ జయంతి ఉత్సవాలు**

**- ఘనంగా వివేకానంద జూనియర్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం**



**చేవెళ్ల జనవరి 12 (ప్రజా జ్యోతి):** విద్యార్థి దశలోనే యువత ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకుని దాని సాధన కోసం కృషి చేస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని ప్రముఖ వక్త, సినీ ప్రముఖులు కెవి. ప్రదీప్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని సీ. హెచ్. ఆర్ గార్డెన్ లో వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి అధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి, కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ ప్రముఖులు, కెవి ప్రదీప్, విశిష్ట అతిథిగా ప్రభాకర్ లు హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థిని, విద్యార్థులు స్వామి వివేకానంద అడుగు జాడల్లో నడవాలని తెలిపారు. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. పరీక్షలు జీవన్మరణ సమస్య కానేకాదని, ఆత్మవిశ్వాసంతో ఇష్టంతో చదివి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. చదువుల్లో భవిష్యత్తులో రాణించాలంటే సానుకూల దృక్పథం కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం వివేకానంద జయంతి , కళాశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# హిందూ దేవాలయాల అపవిత్రతపై ఆగ్రహం

**- బడంగ్పేట్ సర్కిల్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన**

**- బాలాపూర్ బీజేపీ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు**



**మహేశ్వరం, జనవరి 12,(ప్రజా జ్యోతి)** సఫిల్‌గూడ కట్ట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో జరిగిన హేయమైన ఘటనకు నిరసనగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్‌లో బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తూ బాలాపూర్, మీర్ పేట బీజేపీ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు ఆందోళన చేపట్టారు. హిందువులు అత్యంత పవిత్రంగా భావించే దేవాలయాన్ని అపవిత్రం చేసిన ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించకపోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పాలనలో హిందువులకు, హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని, చట్టసువ్యవస్థ పూర్తిగా క్షీణించిందని ఆరోపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కావడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని విమర్శించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైతే, ప్రజల ఆగ్రహం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాలపై, హిందువులపై జరుగుతున్న దాడులు రోజురోజుకీ పెరుగుతున్నాయని పేర్కొంటూ, ఇలాంటి ఘటనలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక చట్టాలను వెంటనే తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు మరింత ఉధృతమవుతాయని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ సర్కిల్ మీర్పేట్ జిల్లెల గూడ ప్రశాంతిల్స్ బడంగ్పేట్ నాదర్గుల్ బాలాపూర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు హిందూ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు కష్టాలు ఉన్న కార్మికునికి అండగా ఉండే పార్టీ సిపిఐ

**- ఖమ్మం పట్టణంలో భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**- బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి**



**మహేశ్వరం, జనవరి 12,(ప్రజా జ్యోతి)** నిరుపేదలకు కష్టాలు ఉన్న కార్మికునికి అండగా ఉండే పార్టీ సిపిఐ అని ఖమ్మం పట్టణంలో భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐబాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని ఇంద్రానగర్ శాఖ మీటింగు ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మన ఎర్రజెండా పార్టీ పుట్టి డిసెంబర్ 26 2025 రోజు వరకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకోని 101 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా జనవరి 18- 2026 రోజున ఖమ్మం పట్టణంలో భారీ బహిరంగ సభకు కమ్యూనిస్టు పార్టీ అభిమానులు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు కామ్రేడ్స్ పెద్ద సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు వారి త్యాగపలమే ఎర్రజెండా రెపరెపలాడుతున్నదని పేదల పక్షాన నిలిచి గూడు లేని వారి నిరుపేదలకు కష్టాలు ఉన్న కార్మికునికి అండగా ఉండే పార్టీ ఏదైనా ఉంది ఈ భారత దేశంలో అంటే ఎర్రజెండా పార్టీ ఏకైక పార్టీ అటువంటి పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా అందరూ ఖమ్మం పట్టణానికి వచ్చి సభను విజయవంతం చేసి మేధావులు నాయకులు చెప్పే మాటలు విని భవిష్యత్తు లో పార్టీ ఏమి చేయాలి మునుముందు ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ శాఖ కార్యదర్శి పొన్నాల వీరస్వామి, సహాయ కార్యదర్శి కె దేవయ్య, మొగులయ్య పద్మ శిరీష, దేవకమ్మ,సుశీల,ఇతర కామ్రేడ్స్ తదితరులు పాల్గొన్నారు.

# లింగరావుపల్లి గ్రామ సిబ్బందికి సంక్రాంతి కనుక

**- సంక్రాంతి కానుక అందజేసిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి**

**- కృతజ్ఞతలు తెలిపిన గ్రామ పంచాయతీ సిబ్బంది**



**తలకొండపల్లి జనవరి12 (ప్రజాజ్యోతి):** గ్రామాలు సస్యశ్యామలంగా ఉన్నాయంటే దానికి కారణం గ్రామపంచాయతీ సిబ్బందేనని లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని లింగారావుపల్లి గ్రామంలో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామపంచాయతీ సిబ్బందికి పండుగ బోనస్‌గా రూ. 1500 రూపాయలు సోమవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది సర్పంచ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామము సస్యశ్యామలంగా ఉండాలంటే గ్రామపంచాయతీ సిబ్బందే కారణమని అలాంటి సిబ్బందిని ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ భూత్కూరి వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు బొచ్చుపల్లి లక్ష్మీదేవి, మల్లెముగ్గల శ్రీజ, టేకూరిశివలింగం, వెల్దండ రమ్య, రాజమౌనీ భాగ్యలక్ష్మి, టేకురి సుమన్, బూత్కూరు వెంకట్ రెడ్డి, బండగల్ల జంగయ్య, బొచ్చుపల్లి శేఖర్, రబ్బాని మరియు గ్రామ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జాతీయ యువజన దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ



**సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి):** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మేడిబావిలోని రెయిన్‌బో బాలికల వసతి గృహంలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు అని, స్వామి వివేకానంద బోధనలు విద్యార్థులకు నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని అన్నారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వంతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు విలువలను అలవరుచుకుంటే సమాజంలో మంచి స్థానం సంపాదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెయిన్‌బో బాలికల వసతి గృహ ఇన్‌చార్జి అనిత, జయశ్రీతో పాటు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన 3వ నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

### -'జాయిఫుల్'కు డాక్టర్ జుబీన్గార్గ్ మెమోరియల్ ఉత్తమ చిత్రం అవార్డు




**సోమాజిగూడ, జనవరి 12(ప్రజాజ్యోతి):** రెండు రోజులపాటు వైవిధ్యభరితమైన సినిమాల ప్రదర్శనతో సాగిన 3వ నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ఘనంగా ముగిసింది. ఈ ఉత్సవంలో అస్సామీ చిత్రం జాయిఫుల్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన డాక్టర్ జుబీన్గార్గ్ మెమోరియల్ ఉత్తమ చలనచిత్ర అవార్డును గెలుచుకుంది. అలాగే దాహిని – ది విచ్ చిత్రానికి రాజేష్ టచ్‌రివర్ ఉత్తమ దర్శకుడిగా పురస్కారం అందుకున్నారు. ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్, రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ ఐఏఎస్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ సి.ప్రియాంక ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఫీచర్, లఘు, చిన్న చిత్రాలు, డాక్యుమెంటరీ విభాగాల్లో దేశ విదేశీ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సినిమా సామాజిక మార్పుకు దోహదపడుతుందన్న సందేశంతో ఈ ఉత్సవం ముగిసిందని ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ జున్మోని దేవి ఖౌండ్ తెలిపారు.

## ప్రాణ రక్షణకు హెల్మెట్ తప్పనిసరి



**బంట్వారం జనవరి 12 (ప్రజా జ్యోతి):** ప్రాణ రక్షణకు హెల్మెట్ తప్పనిసరి అని పోలీసు సిబ్బంది అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని ఎస్ఐ విమల ఆదేశానుసారం జాతీయ రహదారి భద్రత మసోత్సవాలు నిర్వహించారు, ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ,,,, ద్విచక్ర వాహనాలలో ప్రయాణం చేసేవారు హెల్మెట్ ధరించడం ద్వారా వారి ప్రాణాలతో పాటు వారి కుటుంబ సభ్యులను కూడా కాపాడిన వారవుతారని, హెల్మెట్ ధరించడం ద్వారా కాలుష్యం నుంచి మన ఆరోగ్యం కాపాడుకోవచ్చని అన్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనాదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తా

### -తెలంగాణ ఉద్యమకారుల భవిష్యత్ దిశానిర్దేశం
### - తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి

**మహేశ్వరం, జనవరి 12, (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్ దిశానిర్దేశంపై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ప్రత్యేక కార్యాచరణను నివేదిక రూపకల్పన చేపట్టిందని ఈ సందర్భంగా కమిటీ ప్రతి నిధులు కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, నంగావత్ రాజేష్ నాయక్ తెలంగాణ జాగృతి ములుగు జిల్లా అధ్యక్షుడు, బండారు శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి, శీలం విజయేందర్ కమిటి సభ్యులు విలేఖరు లకు ప్ర కటనలో వెల్లడించారు. సోమవారం తెలంగాణ వివిద ఉద్యమ సంఘాల కమిటీ సభ్యులతో మరయి ఉద్యమ కారులతో కలసి వారి స్థితి గతులు పై సమగ్ర నివేదికను త యారు చేస్తున్నామని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యమ కారులుకు వారి ఆకాంక్షలు ఎంతవరకు నెరవేరాయి అనే అంశంపై సమీక్ష స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుల ప్రస్తుత జీవన స్థితిగతులు, వారికి అందాల్సిన ఫలాలపై



దృష్టిసారించడం. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేసి, ఉద్యమకారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఒక పక్కా 'బ్లూప్రింట్ట' ను రూపొందించడం జరుగుతుందని తెలం గాణ ఆత్మగౌరవ ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు, ఉద్యమకా రులందరికీ తగిన గుర్తింపు మరియు సంక్షేమం దక్కేలా చూడటమే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క ప్రధాన లక్ష్యం అని త్వరలోనే ఇందుకు సంబంధించిన పూర్తి వివ రాలను కవితక్కగారు ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీకి అందజేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఉండెల్లి బాబూరావు, రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్‌లో విపీఎల్-12 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### - టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ వారానసి రాములమ్మ వెంకటేష్



**తలకొండపల్లి జనవరి12 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తున్న విపీఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సిజన్ 12 క్రికెట్ టోర్నమెంట్‌ను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,సర్పంచ్ వారానసి రాములమ్మ వెంకటేష్ సోమవారం ప్రారంభించారు. అనంతరం ప్రారంభ కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. మైదానంలో టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకుని,కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,సర్పంచ్ వారానసి రాములమ్మ వెంకటేష్ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమ శిక్షణ సమన్వయం నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. క్రికెట్ టోర్నీ వంటి పోటీలు గ్రామీణ స్థాయి క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఇట్టి క్రికెట్ టోర్నీ ని ఎర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు సాగాలని క్రీడాకారులకు అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ముజీబ్ రహీమన్,ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్ గుప్తా,మండల సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ కున రవికుమార్ గుప్తా,వార్డు సభ్యులు కవిత భాస్కర్,ఆంజనేయులు,శేఖర్,శ్రీశైలం,సుభాన్,శ్రీరాములు,నాయకులు విష్ణువర్ధన్ యాదవ్, పెంటయ్య,ప్రకాష్ గౌడ్,పంచాయతి కార్యదర్శి శరత్ కుమార్ గుప్తా యువకులు తదితరులు పాల్గొన్నారు.



# బడంగ్పేట్ కార్పొరేషన్ డివిజన్లో ఉచిత వాటర్ సప్లై చేయాలి

### - జిహెచ్ఎంసి హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి ఎండికి వినతి పత్రం అందజేసిన
### - మీర్పేట్ బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి
### - తులసి ముకేశ్ ముదిరాజ్ రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి



**మహేశ్వరం, జనవరి 12, (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్ మీర్పేట్ బడంగ్పేట్ కార్పొరేషన్లలో 57.58.59.60.61.62. డివిజన్లో ఉచిత వాటర్ సప్లై చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి ఎండికి మీర్పేట్ బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముకేశ్ ముదిరాజ్ రాళ్ల



గూడెం రామకృష్ణారెడ్డి వినతి పత్రం అందజేశారు. మీర్‌పేట్ బడంగ్పేట్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి లో 57 నాదర్గుల్ డివిజన్,58 ప్రశాంతి హిల్స్ డివిజన్59 జిల్లెల్గుడా డివిజన్,60 మీర్పేట్ డివిజన్,61 బడంగ్పేట్ డివిజన్ 62 బాలాపూర్ డివిజన్ విలీనం చేసిన సందర్భంగా ఇంతకుముందు ఉన్న జిహెచ్ఎంసి వార్డుల పరిధిలో నివాసితులకు నెలకు 20,000 లీటర్ల వరకు నీటి బిల్లుల మినహాయింపు ఇస్తున్నట్టుగా మా డివిజన్లు 57 .58.59.60.61.62.డివిజన్లో కూడా వర్తింపజేయాలని పాత నీటి బిల్లులు కూడా మాఫీ చేయాలని ఈ వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఇది ముఖ్యంగా మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయ వర్గాల కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కలిగిస్తుంది. ప్రజా సంక్షేమం ప్రభుత్వ విధానాల సమాన అమలును దృష్టిలో ఉంచుకుని, మా వినతిని అనుకూలంగా త్వరితగతిన పరిశీలిస్తారని ఈ కార్యక్రమంలో మీర్పేట్ బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముకేశ్ ముదిరాజ్, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిలు ద్యాసాన్ని తిరుపతిరెడ్డి, ఇందిరావత్ రవి నాయక్, సిద్ధల శ్రీనివాస్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, మాజీ ప్రజా ప్రతినిధులు ఏ బీమ్ రాజ్ రాష్ట్ర నాయకులు చెవ్వ శ్రవణ్. నిఖిల్ సింగ్ మల్లేష్ యాదవ్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చేసిన తప్పులు కవిత బయట పెడుతుంది

- తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- చేవెళ్ల నియోజకవర్గంలో 95 కోట్ల నిధుల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు
- చేవెళ్లలో వంద పడకల ఆసుపత్రి భవనం శంకుస్థాపన
- అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్



**చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన తప్పులను ఆయన కూతురు కవిత బయటపెడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ చేవెళ్ల శంకర్పల్లి మున్సిపాలిటీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాట్రోపోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి 95 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చేవెళ్ల నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి 17.5 కోట్ల నిధులతో నూతన ఆసుపత్రి భవనాన్ని శంకుస్థాపన చేసి ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని కెసిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చేవెళ్ల నియోజకవర్గం నూతన సర్పంచులకు సన్మాన కార్యక్రమంలో మంత్రి పాల్గొని సర్పంచులకు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన తప్పులను తన కూతురు కవితని బయట పెట్టడం వెనక కెసిఆర్ చేసిన తప్పులు ప్రత్యక్షంగా అర్థమవుతున్నాయ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో మంత్రులకు స్వేచ్ఛ ఉండేది కాదని ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రులకు స్వేచ్ఛ ఉందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు సంపూర్ణ మెజార్టీ ఇచ్చారని కాంగ్రెస్ కు మద్దతు తెలిపిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే మున్సిపల్ జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 95% విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సర్పంచులు తమకు



ఓటు వేసిన ప్రజల సమస్యలను గ్రామ సమస్యలను పరిష్కరించాలని వారికి సూచించారు. చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే యాదయ్య తో కలిసి ప్రచారం నిర్వహిస్తానన్నారు. చేవెళ్ల నియోజకవర్గం లో మూడు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వెయ్యాలని కార్యకర్తల దానికి కృషి చేయాలన్నారు.

**అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరికలు**

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆకర్షితులై చేవెళ్ల మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి మాజీ సర్పంచ్ మంగలి బాల్ రాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాదగిరి, చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దెల శివలీల చింటు అల్లవాడ గ్రామ సర్పంచ్ జుట్టు లావణ్య యాదయ్య, ఖానాపూర్ గ్రామ సర్పంచ్ గజ్జ గాని సింధూర వెంకటేష్ ముడిమ్యాల మాజీ డైరెక్టర్ మల్గారి అరుణమ్మ సత్యనారాయణ రెడ్డి కుమారులు సుభాష్ రెడ్డి, శివకుమార్ రెడ్డి ఎమ్మెల్యే యాదయ్య ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.

**బ్రిడ్జి కావాలని మంత్రి కాళ్లు మొక్కిన సర్పంచ్**

రావులపల్లి గ్రామం నుంచి ధర్మసాగర్ వరకు రోడ్డు బ్రిడ్జ్ మంజూరు చేయాలని రావులపల్లి సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాళ్లు మొక్కగా మంత్రి కాళ్లు మొక్క మొద్దని తనను కలిసి చేతిలో చేయి వేసి సమస్య చెబితే సరిపోతుందని ఇది దొరల పాలన కాదని కాంగ్రెస్ పాలన అని అన్నారు. రోడ్డు బ్రిడ్జి కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి తనను కలవాలని ఎమ్మెల్యేకు సూచించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, గ్రంథలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, టీపీసీసీ మెంబర్ షాబాద్ దర్శన్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీల చైర్మన్లు పెంటయ్య గౌడ్, పీసరి సురేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, డైరెక్టర్ పాండు, సీనియర్ నేతలు మధుసూదన్ గుప్త, దావల్గారి గోపాల్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మండల, మున్సిపల్ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, పడాల ప్రభాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్చార్జ్ బురాన్ సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలోని సమస్యల పరిష్కార బాధ్యత కమిటీ సభ్యులదే

**-- మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



**సికింద్రాబాద్, బోయిన్‌పల్లి , జనవరి 12 (ప్రజాజ్యోతి):** కాలనీలో నివసిస్తున్న ప్రజల సమస్యలను తెలుసుకుని సకాలంలో పరిష్కరించే బాధ్యత కమిటీ సభ్యులపైనే ఉంటుందని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం బన్సీలాల్‌పేట డివిజన్ పరిధిలోని పొట్టి శ్రీరాములు నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కాలనీలో ఆయన అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు గత మూడు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయిందని, త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ప్రశ్నించారు. నగరానికి నీటి సరఫరా చేసే పైప్‌లైన్‌కు మరమ్మతులు జరుగుతున్నాయని వాటర్ వర్క్స్ జీఎం వినోద్ వివరించారు. మరమ్మత ులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి ప్రజల అవసరాలు తీర్చాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అదే విధంగా లిఫ్ట్ పనిచేయ కపోవడంతో వృద్ధులు, వికలాంగులు మెట్లపై నుంచి రాకపోకలు సాగించడం కష్టతరంగా మారిందని కాలనీ వాసులు తెలిపారు. ఈ సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలనీలో నిర్మించిన షాపుల ద్వారా వచ్చే అద్దెలు, నిర్వహణ అంశాలపై కాలనీ ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, కాలనీ సమస్యల పరిష్కారం మరియు నిర్వహణ కోసం ఆరుగురు సభ్యులతో కమిటీని ప్రకటించారు. కమిటీ సభ్యులుగా శాంతికుమార్, రమేష్, సాయి, లక్ష్మీ, యాదమ్మ, జయలక్ష్మిలను నియమించారు. షాపుల ద్వారా వచ్చే అద ్దెను సక్రమంగా వినియోగించడం, కాలనీ సమస్యలను గుర్తించి పరిష్కరించే పూర్తి బాధ్యత కమిటీ సభ్యులదేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో నివసించే ప్రజల అవ సరాలను దృష్టిలో ఉంచుకుని ఇండ్ల నిర్మాణ సమయంలోనే షాపులను ఏర్పాటు చేసి నట్లు ఆయన వివరించారు. షాపుల నుండి ప్రతినెలా అద్దెలను సక్రమంగా వసూలు చేసి, కమిటీ ఆధ్వర్యంలో అవసరాలను బట్టి ఖర్చు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ హేమలత, వాటర్ వర్క్స్ జీఎం వినోద్, డీజీఎం ఆశిష్, డీఈ నాయక్, హౌసింగ్ డీఈ సంధ్య, శానిటేషన్ సూపర్వైజర్, ఎలక్ట్రికల్ ఏఈ కృష్ణ, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు లక్ష్మీపతి, కుమార్ యాదవ్, రాజేందర్, దేశపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 164వ జయంతి




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోఎస్ కాలనీ స్వామి వివేకానంద విగ్రహం వద్ద స్వామి వివేకానంద క్రాంతి సాంగ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 3ఏ రన్ యువత కోసం పరుగు దేశం కోసం పరుగు కార్యక్రమానికి బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు పాల్గొని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో అత్యంత గొప్ప సాధువు, తత్వవేత్త స్వామి వివేకానంద మరియు ఒక వక్తగా ఉన్నారు. భారతదేశం యొక్క ఆధ్యాత్మికత–ఆధారిత సంస్కృతి మరియు బలమైన చరిత్రపై వారి ప్రసిద్ధ ప్రసంగం అమెరికన్ల నుండి, ముఖ్యంగా మేధావి వర్గం నుండి ప్రశంసలను అందుకుంది. వివేకానంద బలమైన వ్యక్తిత్వం, సైన్స్ మరియు వేదాంతాలలో అపారమైన జ్ఞానం మరియు మానవ మరియు జంతు జీవితం పట్ల సానుభూతి, శాంతి మరియు మానవత్వం యొక్క జ్యోతిగా ,వివేకానంద నిజమైన కర్మయోగి.. ఈ దేశ యువతపై పూర్తి విశ్వాసం కలిగి ఉన్నారు. యువత తమ కృషి, అంకితభావం .. ఆధ్యాత్మిక బలం ద్వారా భారతదేశ విధిని మార్చగలరని ఆయన దృఢంగా విశ్వసించారు. యువతకు ఆయన సందేశం ఏమిటంటే, "నాకు ఇనుప కండరాలు.. ఉక్కునరాలు ఉండాలనుకుంటున్నాను, దాని లోపల పిడుగులు చేసే అదే మనస్సు ఉంటుంది." ఇలాంటి సందేశాల ద్వారా యువతలో ప్రాథమిక విలువలు నింపేందుకు ప్రయత్నించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్యధిక యువజన సంఘాలు పాల్గొన్నాయి

## మాజీ మంత్రిని కలిసిన దేవుని పడకల్ సర్పంచ్

**తలకొండపల్లి జనవరి12 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును హైదరాబాద్ నానక్ రాం గూడలోని ఆయన నివా సంలో దేవుని పడకల్ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ నాయకులతో కలిసి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీచేసి విజయం సాధించిన విషయాలను మాజీ మంత్రికి సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు దేవుని పడకల్ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్‌ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవుని పడకల్ గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్‌తో పాటు ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్,వార్డు సభ్యులు స్వామి గౌడ్,రాము,మాధవి,జ్యోతి లక్ష్మయ్య,మాధవి మహేష్,మంజుల శ్రీనివాస్,గుంటి గణేష్,శంకర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో నెలకొన్న సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తున్న ప్రజాజ్యోతి

**ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 12 (ప్రజాజ్యోతి)** సమాజంలో నెలకొన్న సమస్యలను అక్షర రూపంలో వెలుగులోకి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న ప్రజాజ్యోతి దినపత్రిక యాజమాన్యానికి ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సోమవారం ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అందోజు సత్యం చారి, సీనియర్ జర్నలిస్ట్,ప్రజా జ్యోతి రిపోర్టర్ దార్ల శ్రీనివాస్ తో కలసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పత్రికలు సమాజంలో నెలకొన్న సమస్యలపై నిర్భయంగా వార్త కథనాలు రాసి అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. ప్రజా జ్యోతి దినపత్రికలో వచ్చే వార్తా కథనాలను తాను నిత్యం చూస్తూ ఉంటానని అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజాజ్యోతి దినపత్రిక మరిన్ని సంచలన వార్త కథనాలను ప్రచురించి పాఠకులకు మరింత చేరువ కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆందోజు సత్యం చారి మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వ్రాయడంలో ప్రజాజ్యోతి దినపత్రిక ముందు వరుసలో ఉంటుందన్నారు. ప్రజాజ్యోతి దినపత్రిక ఆవిష్కరణలో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి



**యాలాల్ జనవరి 12 ప్రజా జ్యోతి** యాలాల యువతను స్వామి వివేకానందుడే మాకు స్ఫూర్తి అంటున్నారు మండల కేంద్రంలో యువకులు. సోమవారం గ్రామంలో స్వామి వివేకానంద 163వ జయంతి ఘనంగా జరుపుకున్నారు. వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సిహెచ్ శివయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధిలో, సేవా కార్యక్రమం, క్రీడాల్లో అన్ని గ్రామాల కంటే యువకులు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. యువకులందరూ కూడా కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధితో పాటు కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవా లని కోరారు. యువకులు అందరూ కూడా చెడు అలవాట్లకు దూరంగా ఉం డి ..మంచి మార్గంలో సన్మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపస ర్పంచ్ శోభాంాజురెడ్డి మాజీ వికారాబాద్ జిల్లా కో-అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య వార్డ్ సభ్యులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమిక్ ఉపాధ్యాయుల సమస్యను పరిష్కారిస్తాను: మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**పరిగి, జనవరి 12 (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న 339 మంది అకా డమిక్ ఇన్స్ట్రక్టర్ ఉపాధ్యాయుల జీతాల పెంపుదలకు సంబంధించిన సమస్యను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పరిష్కరిస్తానని అకా డమిక్ ఇన్స్ట్రక్టర్ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డిని తన ఛాంబరుకు పిలిపించి ఉపాధ్యాయుల జీతాల పెంపుదల సమస్యను అడిగి పూర్తిగా తెలుసుకున్నారు. సర్వేశ్వర్ రెడ్డి మంత్రికి ముఖ్యంగా వీళ్లు చాలీచాలని వేతనంతో చాలా కాలంగా నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకి విద్యని బోధించడం జరుగుతుందని మంత్రి కి తెలిపా రు. ఉపాధ్యాయుల యొక్క జీతాల పెంపుదలకు సంబంధించిన ఫైలు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క పేషీలో ఫైల్ ఉన్నదని, కాబట్టి వీరి జీతాల పెంపుదలకు సంబంధించిన ఫైల్ రెండు రోజులలో ఆర్థిక శాఖ మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ ఉపాధ్యాయుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, అధ్యక్షులు సురేందర్, ఉపాధ్యక్షులు వడ్డె బాలరాజ్ మాట్లాడుతూ మా జీతాలు పెంచి 339 మంది కుటుంబాలను ఆదుకోవాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ ఉపాధ్యాయుల సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజేందర్, ఉపాధ్యాయ బృందం ఘ ంటసాల పెంటయ్య, కృష్ణయ ్య, రాజు, భాగ్యలక్ష్మి, రాధా, చంద్రకళ, బాల్య, రాజా, హన్య, లలిత, సైదమ్మ, దీప్తి, గంగారం, సంతోష్, స్వాతి, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## బహుమతులు ప్రధానం చేసిన సర్పంచ్ మంజుల భీమప్ప



**యాలాల జనవరి 12 ప్రజా జ్యోతి** వివేకనంద జయంతి సందర్భంగా లక్ష్మీన ారాయణపూర్ బషీరాబాద్ రోడ్డు మార్గంలో విశిష్టపాఠశాలలో ఘనంగా జ ాతీయ యువజన దినోత్సవం సంద ర్భంగా షటిల్ 'బ్యాట్మింటన్,టోర్నమెంట్ నిర్వహించారు. విజేతలురాములు,ఓంకార్ విన్నర్లుగా రాంప్రసాద్ మహేష్ రన్నర్ గా నిలించారు విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేయ డానికి మూఖ్య అతిథులుగా అగ్గనూర్ గ్రామ సర్పంచ్ మంజుల భీమప్ప యాల ాల మండల్ యూత్ అధ్యక్షులు వీరేశం బెన్నూరు ఉప సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి యూత్ ఉపాధ్యక్షులు రఫిక్ ఉన్నా రు,ఈ కార్యక్రమంలో శ్రీవశిష్ఠ పాఠశాల కరస్పాండెంట్ హరికృష్ణ, శ్రీనివాస్,ఇన్చార్జ్ ఈ నరేష్,పాండు సిద్ధు,శ్రీనివాసు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

### -ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** స్వామి వివేకానంద 164వ జయంతి సందర్భంగా భారస పార్టీ యువ నాయకులు చీర శ్రీనివాస్ ఆధ్వర్యంలో చంపాపేట ప్రస్తుత కర్మన్ ఘాట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ ఓల్డ్ గ్రామం నందు ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దేశ యువత వివేకానంద గారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. భారతదేశాన్ని జాగృతం చెయ్యడమే కాకుండా అమెరికా,ఇంగ్లాండులలో యోగ,వేదాంతశాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. భారతదేశాన్ని ప్రేమిం చి,భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం వారికి బ్రహ్మ రథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. అక్కడే షికాగోలోను,అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. తిరిగి భారతదేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసులోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం అతను జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం" గా 1984 లో ప్రకటించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి వెంకటేష్,సిద్దాల దశరథ్,రాజిరెడ్డి,మల్లేశ గౌడ్,సదానంద్ రెడ్డి,యాదిరెడ్డి,కనకేశ్,రమాదేవి,ఉమ మహేశ్వర్ ,కొత్తపేట ప్రభాకర్,శేఖర్ రెడ్డి శివ,విద్యాసాగర్,బాబ్బూరి రవి,చీర సాయినాథ్,తిరుమలేష్,రాజు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 12 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని క్రికెట్ పోటీలను సర్పంచ్ జంబుల రజిత నర్సింలు మరియు ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శీను వార్డ్ మెంబర్ల,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెం ట్ను ప్రాంరంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సంక్రాంతి పండుగ సంద ర్భంగా ఆటల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుం దన్నారు.తెలుగు యువత ఆధ్వర్యంలో సంప్రదాయా లకు అనుగుణంగా కొత్తపల్లి గ్రామంలో వాలీబాల్,కబడి,క్రికెట్ ఆటలపోటీలను ప్రతి సంవత్సరం ఏర్పాటు చే యటం అభినందనీయమన్నారు. ఆట పోటీలలో గెలుపు ఓటమి లతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచిం చారు. అలాగే క్రీడాకారులకు అండగా వార్డు మెంబర్లు గ్రామ పెద్దల సహకారంతో ఇలాంటి పోటీలను ఇంకా ముందుకు కొనసాగించాలని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి వరకు పోరాడి గ్రామానికి మంచి పేరు తీసుకుం వాలని కోరుతూ ఈ కార్యక్రమంలో గ్రామ స్థానిక సర్పంచ్ జం బుల రజిత నర్సిం లు,ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శీను,3.వార్డ్ మెంబర్ అటికే యాది లాల్,9.వార్డ్ మెంబర్ జోగు వెంకటమ్మ,కొత్తపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు,కొత్తపల్లి గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎడ్ల మన్యం,మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి అనంతయ్య,చంద్రకాంత్ రెడ్డి,చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంటల చెన్న య్య,అశోక్,జంబుల రాఘవేంద్ర,జోగు కృష్ణయ్య,మహేందర్ రెడ్డి, జంబుల అనంతయ్య,జోగు శీను,ఎడ్ల ఆంజనేయులు,ఆర్మీ శీన ు,జంబుల నర్సింలు,నంచర్ల హనుమంతు,శ్రీశైల ం ,కావలి అనంతయ్య,దుబాయ్ శీను,లాలు లింగం జోగు సతీష్,పెంటల రామచం దర్,పెంటల ఆంజనేయులు,జోగు యాదయ ్య,పెంటల శీను,పెంటల వెంకటేష్ పెంటల చెన్నయ్య మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరెళ్తున్నార దొంగలున్నారు జాగ్రత్త!

**-ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు**
**-అనుమానితులు సంచరిస్తే 100కు పట్టించాలి**
**-తాండూరు పట్టణ సిఐ సంతోష్ కుమార్**






**తాండూరు జనవరి12 ప్రజా జ్యోతి:-** సంక్రాంతి పండుగ కోసం సొంత ఊర్లకు గాని బంధువుల ఇండ్లకు వెళ్ళితే విలువైన వస్తువులపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సంక్రాంతి పం డుగ సందర్భంగా కొందరు సొంత గ్రామాలకు వెళ్లడంతో పాటు బంధువుల ఇళ్లకు వెళుతుంటారని గుర్తు చేశారు. ఇంటికి తాళాలు వేసిన ఇండ్లను గుర్తించి ఇండ్లలోకి దొంగలు చేరబడి విలువైన బంగారు ఇతర సామాగ్రిని దోచుకెళ్లే అవకాశం ఉండటంతో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా (ఐపీఎస్), తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య ఆదేశాల మేరకు తాండూర్ పట్టణ పరిసర ప్రాంతాల్లో ప్రజలకు అవ గాహన కల్పించడం కోసం ఆటోకు లౌడ్ స్పీకర్ అమార్చి అనౌన్స్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. ఇండ్లకు తాళాలు వేసి ఊరికి వెళ్ళే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు బంగారం ఆభరణాలను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. బీరువా తాళం చెవులు అవసరమైన మేరకు వెంట తీసుకెళ్లాలన్నారు. అలాగే వాహనాలను ఇంటి వద్దనే పార్క్ చేసి తాళం చెవులు వెంట తీసుకుని వెళ్తే మంచిదన్నారు. ఇంటి ముందు ప్రధాన ద్వారం తలుపులకు సెంటర్ లాక్ సిస్టం అమర్చుకోవాలన్నా రు. ఇంటి తలుపుల ముందు చెప్పులు వదలటం కూడా మర్చిపోవద్దన్నారు. ఇంట్లో బయట లైట్ వేసి ఉంచలన్నారు. పేపర్ బాయ్, పాలు వేసే వాళ్లకు రావద్దనే సమాచారం ముందుగానే వివరించాలన్నారు. అవసరమైన మేరకు నమ్మకమైన వాచ్ మెన్ లను కూడ నియమించుకోవాలని సూచించారు. అత్యంత నమ్మకస్తులు ఎవరైనా ఉంటే ఇంటిపైన నిఘా పెట్టేటట్లు చూడా న్నారు. మీ కాలనీలో సీసీ కెమెరాలు ఉన్నాయా లేదా అనే దానిపై ప్రత్యేక దృష్టి పెట్టి అవసంమైన మేరకు సీసీ కెమెరాలను అమర్చాలన్నారు. స్వయంగా సీసీ కెమెరాలు అమర్చుకుంటే డీవీఆర్ ను గుర్తించని రహస్య ప్రదేశాలలో భద్రపర్చుకోవాలన్నారు. మొబైల్ యాప్ ద్వారా సీసీకెమెరాల దృశ్యాలను ఎప్పటికప్పుడు వీక్షించే విధంగా సెట్టింగ్ చేసుకోవాలి అన్నారు. పోలీస్ శాఖ ద్వారా ఇచ్చిన సూచనలను విధిగా పాటిస్తారని ప్రజలకు గుర్తు చేశారు.

# శబ్ద కాలుష్యంపై చర్యలు

**--ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు**

**-బుల్లెట్ వాహనాల సైలెన్సర్ల ను తొలగించిన పోలీసులు**

**-ఇకనుంచి సైలెన్సర్లు సైలెంట్!**

**-అత్యుత్సాహంతో ప్రవర్తిస్తే చర్యలు తప్పవు**

**-తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్య**





**తాండూరు జనవరి 12( ప్రజా జ్యోతి) :-** భారీ శబ్దాలతో రైయ్ మనిపించే ద్విచక్ర వాహనాలపై తాండూరు పట్టణ పోలీసులు కట్టడి చేసే చర్యలు చేపట్టారు. అత్యంత వేగంతో పాటు అధికంగా శబ్ద కాలుష్యాన్ని విడిచే బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి జెసిబి వాహనంతో నుజ్జునుజు చేయించారు. ఈ సందర్భంగా తాండూర్ డీఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా సరే నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల మధ్య అధికంగా శబ్దం చేసే బులెట్ వాహనాలను నడిపించే వ్యక్తులను గుర్తించి కంపెనీ నుండి వచ్చిన సైలెన్సర్లను కాకుండా అధికంగా శబ్దం చేసే సైలెన్సర్లను అమర్చిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని చెప్పారు. ఏదైనా వాహానములో సరైన సమయానికి గమ్యస్థానానికి చేరుకోవడం మంచిదైనప్పటికీ అత్యధిక శబ్దం చేసి ఇతరులను ఇబ్బంది చేస్తే మాత్రం సహించేది లేదన్నారు. ద్విచక్ర వాహన దారులు ప్రత్యేక సైలెన్సర్లను అమర్చుకుని భారీ శబ్దాలు చేస్తూ శబ్ద కాలుష్యాన్ని పెంచుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఒక లెక్క ఇప్పటినుండి మరో లెక్కనట్లు ప్రజలకు ఇబ్బంది కలిగించేలా సైలెన్సర్ల మోత మోగిస్తే మెకానిక్ లతో పాటు వాహనదారుల పైన చర్యలు తీసుకుంటామని హెచ్చ టరించారు. ఇక నుంచి వరుస కార్యక్రమాలు కొనసాగుతాయని హెచ్చరించారు. శబ్ద కాలు ష్యంతో బుల్లెట్ బండి నడిపితే మరో సైలెన్సర్ సిద్ధం పెట్టకో వాలనిసూచించారు. ఇకనుంచి తాండూరులో బుల్లెట్ మోతకు తెరపడనుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సంతోష్ కమార్,ఎ ఎస్ఐ అంబరయ్య.పోలీస్ సిబ్బంది వాహనదారులు మెకానికులు ఉన్నారు.

# యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి.

**- యువత లక్ష్యాలు ఎంచుకోవాలి.**

**- చదువు కోవడానికి లైబ్రరీ ఏర్పాటు చేస్తా.**

**- కబడ్డీ.క్రికెట్.ముగ్గుల పోటీ.ఖోఖో.వ్యాసరచన పోటీలు.విజేతలకు బహుమతులు ప్రధానం.**

**- ధారూర్ ఎస్ఐ.రాఘవేందర్.**

**నాగసముందర్ గ్రామ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర్.నాగారం గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మి.**







**ధారూర్ జనవరి 12( ప్రజా జ్యోతి)** 'లేవండి..మేల్కోండి...గమ్యం చేరేవరకూ ఆగకండి...' ప్రపంచంలోని యువతకు స్వామి వివేకానంద ఆలోచన మహోన్నతమైన సందేశం ఇది.అనేక రకాల వైఫల్యాలు, వైకల్యాల నడుమ బందీ అయిన జీవితాన్ని సమున్నతమైన లక్ష్యం,ఆశయం దిశగా ముందుకు నడిపించేందుకు యువతకు ఆయన ఒకే ఒక ఆయుధాన్ని అందజేశాడు.అదే ధైర్యం.సాహసం నిస్వార్థంగా.నిర్భయంగా జీవించడం.భయ పడకుండా బతకడమే దైవత్వమని తమను తాము తెలుసుకోవడం ద్వారా మాత్రమే ఆ దైవత్వాన్ని ఆవిష్కరించడం సాధ్యమవుతుంది.'గొర్రెల గుంపులో పెరిగితే సింహమైనా సరే తన సహజ లక్షణమైన ధీరత్వాన్ని కోల్పోతుంది.పిరికితనంతో బతుకుతుంది.తమ నిజస్వరూపాన్ని మరిచిపోతే యువత కూడా అలాగే భీరువులా బతకాల్సివస్తుంది.'అని వివేకానంద చెప్పిన మాటలను గుర్తుచేసుకుంటూ ఆయన జయంతిని సోమవారం నాడు ధారూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని నాగసముందర్.నాగారం గ్రామంలో స్వామి వివేకానంద 163వ జయంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ధారూర్ ఎస్ఐ. రాఘవేందర్ మాట్లాడుతూ. ..యువత మంచి లక్షాలను ఎంచుకొని ముందుకు సాగినప్పుడు లక్ష్యాలు నెరవేంతాయని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.అనంతరం నాగసముందర్ గ్రామ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర్ మాట్లాడుతూ...గ్రామంలోని యువతకు చదువు కోవడానికి లైబ్రేరి ఏర్పాటు చేస్తామని అందులో పోటి పరిక్షలకు సంబంధించిన పుస్తకాలను అందు బాటులో పెడతామని గ్రామానికి డ్వాక్ర భవనం.షెడ్ మంజూరు కోసం ప్రతిపాదనలు పంపినట్లు మంజూరు ఐన వెంటనే పనులు ప్రారంభించి పనులు పూర్తి చేసి మహిళలు అందుబాటులోకి తెస్తామని అన్నారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను తీరుస్తానని గ్రామంలో సమస్యలు అన్ని పరిస్కరిస్తానని మండలంలో సమస్యలు లేని గ్రామంగా తిర్చిదిదుతానని అన్నారు.వివేకానంద జయంతిని పురస్కరించుకొని గ్రామం లో కబాడీ పోటీలు నిర్వహించగా మొదటి విజేతగా ధారూర్ టీమ్ గెలుపొందగా 5000.రూపాయలు ట్రోపి. రొండో విజేతగా యాలాల్ మండల పరిధిలోని రస్నాం గెలుపు పొందగా 2000.రూపాయలు ట్రోపి ని గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా అందజే సారు .అలాగే క్రికెట్ పోటిలలో నాగసముందర్ గ్రామానికి చెందినా ఛత్రపతి శివాజీ టీం మొదటి విజేతగా నిలువగా 2000.రూపాయల నగదు ట్రోపిని అందజేసారు.రొండో విజేతగా నేతాజీ సుభాస్ చంద్రబోస్ టీమ్ గెలుపొందగా 1000.రూపాయలు ట్రోపి అందజేసారు. అలాగే ముగ్గుల పోటిలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.వ్యాస రచన పోటిలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు.20.మంది యువకులు గవర్నమెంట్ జిల్లా హాస్పిటల్ బ్లడ్ సెంటర్ తాండూర్ అద్వర్యంలో ఏర్పాటు చేసినా క్యాంప్ లో యువకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మాదారి సంగిత యదప్ప.డాక్టర్ వాణి.నర్సింగ్ అధికారి మంజుల.ల్యాబ్ టెక్నిషాన్ శ్రీకా ంత్.బీరప్ప.వక్త రాఘవేందర్.రిటైర్డ్ ఎస్ఐ శివకుమార్.రిటైర్డ్ ప్రదనోపాధ్యయులు ప్రబులి ంగం.యువజన సంఘం నాయకులు బొయిని వెంకటేశం.చాకలి శ్రీశైలం.ప్యాట శ్రీశైలం. వార్డు మెంబర్.జంగం ప్రవీణ్ కుమార్.ఊరడి రాజు.బి.మణికంఠ రెడ్డి.చాకలి హరికృష్ణ .చాకలి వీరేశం.గొల్ల బాలు.హౌసుల నరేష్ చారి.దోమ రమేష్.కమలాపురం నరేష్.జంగం నవీన్ కుమార్.చాకలి సాయి.మాలేకాడి పెద్ద రమేష్ చిన్నరమేష్.వడ్డే ఎల్లప్ప.మధారి యాద ప్ప.కానంగారి శ్రీనివాస్.తానేం శ్రీనివాస్.దామస్తాపురం శివకుమార్.దన్నారం కృష్ణ.వెంట్లు కుంట నగేష్.నరేందర్.సోను.గొల్ల ప్రశాంత్.కానేం గారి శ్రీకాంత్. శేఖర్.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు వారీగా ఓటర్ల తుది జాబితా విడుదల



**పరిగి, జనవరి 12 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని వార్డు వారీగా ఓటర్ల తుది జాబితాను సోమవారం మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేంకు ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి, అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం తుది జాబితాను ప్రచురించినట్లు తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల ఓటర్ల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచామని, ఓటర్లు తమ పేర్లు, వివరాలను మరోసారి పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కమిషనర్ వెంకటయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి ఘనపూర్ గ్రామంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**-యువతలో దేశభక్తి భావన పెంపొందించడం**

**లక్ష్యంతో వివేకనంద జయంతి సర్పంచ్ తలారి బసంత్ ఉపసర్పంచ్ నర్సప్ప**



**బషీరాబాద్ జనవరి 12 ప్రజా జ్యోతి** యువతలో దేశభక్తి భావన పెంపొందించాలని లక్ష్యంతో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రెడ్డి ఘ నపూర్ సర్పంచ్ బసంత్, ఉప సర్పంచ్ నరసప్ప అన్నారు. బషీరాబాద్ మండలం రెడ్డి ఘన పూర్ గ్రామంలో స్వామి వివేకానంద 163 వ జయంతి పురస్కరించుకొని స్థాని కంగా సో మవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంలో స్వామి వివేకా నంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంలో ఈ సందర్భంలో గ్రామ సర్పంచ్ బసంత్, గ్రామ పెద్దలు వెంకటరెడ్డి, నరేందర్ మాట్లాడుతూ వివేకానందుని సం దేశాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. వచ్చే సంవత్సంనికి మన గ్రామంలో గ్రా మస్తుల సహకారంతో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏ ర్పాటు చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటప్ప వెంకటయ్య శ్రీనివాస్ అశో క్ శివకుమార్ సుదర్శన్ గౌడ్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా దర్బార్ నూతన క్యాలండర్ ఆవిష్కరణ



**బషీరాబాద్ జనవరి 12 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల తహాశీల్దార్ కార్యాలయంలో 2026 నూతన సంవత్సరం ప్రజా దర్బార్ క్యాలండర్ వి.రమేష్ (ప్రజా దర్బార్) రిపో ర్టర్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంలో పలువురు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్య లను వెలికి తీసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారధిగా పని చేసేది దినపత్రికలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ రుక్సానా బేగం,వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి,ఏపిఎం ఎద్మారావు,గిర్ధవరి యం.వి సుధా,గి ర్ధవరి నాగార్జున రెడ్డి, సూపర్డెంట్ విజయ కుమారి, జూనియర్ అసిస్టెంట్ షేరా న్,రికార్డు అసిస్టెంట్ నర్సమ్మ,కంప్యూటర్ ఆపరేటర్ అరుణ్ కుమార్,భూ భారతి ఆపరేటర్ అనురాధ,రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు